Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, WEDNESDAY, 20-9-1944 No 138

రీగావైపు సోవియట్‌దాడి

ఫిన్లాండ్ సింధుశాఖలో 5 జర్మన్‌నావలముంపు



'ఎన్నిక యుద్ధానికి అడ్డుకాదు'

అమెరికన్లకు థామస్‌డ్యూయీ ప్రసంగం

సీటల్, సెప్టెంబరు 18 : అమెరికా అధ్యక్షస్థానానికి పోటీ చేస్తున్న రిపబ్లికన్ అభ్యర్థి థామస్ డ్యూయీ ఇవాళ ఒక సభలో ఈ విధంగా చెప్పాడు :

"ఐరోపాలో ఈ యుద్ధం యీ ఏడే అంకం అయ్యేట్లుంది. అప్పుడు మన మనోధర్మప్రకారం పనిపిక్ రంగంలో మన బలాన్నంతా ఉపయోగించటానికి వీలు కలుగుతుంది. ఈ యేడాది మనం ఎన్నిక జరుపుకుంటున్నామంటే విజయప్రధాన్ని ఏ మాత్రమైనా వదలివస్తామనా అర్థం? కాదు. ఈ యుద్ధంలో మన సైన్యాధిపత్యం అత్యద్భుతంగా తయారైంది. అందువల్ల వచ్చే జనవరిలో సైన్యాధిపత్యం మార్చవలసిన ప్రసక్తితో ఎంతమాత్రం మనకు పనిలేదు. ఈ ఎన్నికవల్ల ప్రపంచానికి మనం ఏమి ఋజువు చేస్తున్నామంటే మన పరిపాలనాయంత్రాన్ని మార్చుకుంటూను బలపరచుకుంటూను బ్రహ్మాండమైన యుద్ధాన్ని మనం సాగించగలమనీ, మనశత్రువులైన జపాను, జర్మనీలు లొంగటం ఎంతఆలస్యమైతే వాళ్లరోజు అంత మాడిందనీ సంధిమరతులంత సమముగా పుంటాయనీ గ్రహించాలి అభినందించి, నేటి వరకూ మనదేశంలో తగవులూ, కక్షలూ యుద్ధకుట్రలతోనే నిరోధమైనయి. ఈ ఎన్నికతో అవన్నీ అదృశ్యమైపోయి."

అంగూర్ దీవిలో అమెరికన్‌పురోగమనం

శత్రుప్రతిఘటన ఎక్కువగా నున్నది

పెరల్‌హార్బరు, సెప్టెంబరు 18 : అమెరికా నౌకాసైన్యం పెలెల్యూ దీవిలో సెప్టెంబరు 16 వ తేదీన మూడవ మైలు పురోగమించెను. అంగూర్ దీవి యీశాన్య భాగము పూర్తిగా అమెరికనుల వశమైంది. పెలెల్యూలో జపానువారు రోజంతయు మిక్కిలి పట్టుదలతో ప్రతిఘటన నొసగిరి. శత్రుసేనలు విశేషముగా శతఘ్నులను యితర మందుసామగ్రిని అమెరికనులమీద ప్రయోగించారు.

హాల్మాహేరాలో మిత్రసేనలకు స్థిరస్థావరం

హాల్మాహేరాలో అమెరికనులు తమ స్థావరములను విస్తరింపజేసి బాగా దిట్ట పరచుకొనియున్నారని జనరలు మెకార్థరు ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుచున్నది. మిత్ర విమానాలు హాల్మాహేరా దక్షిణాన యుండే శత్రుసేనల మీద 200 టన్నుల బాంబులు కురిపించెను. ఈ దక్షిణప్రాంతమును మిత్రసేనలు పక్కవాటుగా వదిలి ముందుకు పురోగమించియుండెను.

డావోను తాము ఖాళీచేసినట్లు జపానీయులు తెలిపినవార్త నిజంకాదని తోచుచున్నదని సైరుతి పెసిఫిక్ మిత్రప్రధాన కార్యాలయ సైనికాధికారి తెలిపెను.

హాల్మాహేరా దక్షిణమున పెలిలియు అవలగా ఒక 3000 టన్నుల శత్రునౌకను మిత్రవిమానాలు ముంచెను. ఇంకో శత్రువిమానం సముద్రపు గట్టుకద్ద యిసుకలో పాడుకొని పోయెను. రాయిటరు

మాస్కో, సెప్టెంబరు 18 : నిన్నటి రోజున రీగా లేపు సమీపమున జర్మనులు గావించిన తిరుగుదాడిని రష్యనులు నిరోధించి జర్మనులను వెనుకకు నెట్టివేశారు. రష్యన్ టాంకులు రీగా లేపునకు 25 మైళ్ల లోపు చేరినవని శత్రువే ఒప్పుకొంటున్నాడు.

రష్యన్ విమానాలు నిన్నరాత్రి హంగరీకి వ్యతిరేకి రైలుమార్గంలోని రెండు ప్రధాన వైద్యేజంక్షనులను బాంబు చేసి మందుసామగ్రి పెట్రోలుతో నింకియుండిన 4 రైళ్లను ధ్వంసం చేసెను. బాల్టిక్ సముద్రంలో రష్యన్ విమానాలు టార్పెడోబోట్లు ఒక జర్మన్ మూడునావను నాలుగు రవాణా నావలను ఒక శైత్యనౌకనావను ముంచినవి. బాల్టిక్‌లోను, ఫిన్లాండు సింధుశాఖలోను 22 పేలటన్నులు బరువుగల 5 జర్మన్ రవాణా నావలు, రెండు పడవలు ఒక పహారా నావను సోవియటు విమానాలు ముంచెను. ఉత్తర ట్రాన్సిల్వేనియాలో టిగినకెర్ దక్షిణాన 4 మైళ్లలో ఒక పట్టణమును రష్యనులు స్వాధీనపరుచుకొనిరి.

మిటావువద్ద పోరాటం

సోవియటు అనుబంధప్రకటన యిలా తెలుపుచున్నది:

మిటావు పశ్చిమాన బలమైన జర్మన్ టాంకుదళాలు కొన్నిచోటులు రష్యన్ స్థావరాలపై దెబ్బతీసెను. ఇచ్చట పోరాటం ఘోరంగా సాగుచున్నది మరొకప్రాంతంలో జర్మనులు రష్యన్ శ్రేణిలో ఒకచిన్న గండిని కొట్టగల్గి, కాని రష్యనులు తిరుగుదాడిచేసి 400 జర్మనులను హతమార్చి శత్రువులను వెనుకకు నెట్టిరి.

వార్సా యుద్ధం

సోవియట్లు శత్రుఘ్నులను మరఫిరంగులను వార్సా ఎదుటగానుండి విశేషముగా ప్రేల్చుచూ విస్ఫులనదీతీరమునుండి జర్మనులను వెడలగొట్టుచున్నారు. జర్మనులు కూడా రాత్రిపూటను పగటిపూటను ప్రాణమీద ఎక్కువగా శిరంగులు కొల్పుచున్నారు.

బోర్నాట్ వద్ద రష్యన్ విజృంభణ

రష్యనులు తలపెట్టిన బ్రహ్మాండమైన దాడి నిన్నటిరోజున బర్నా (బోర్నాట్) వద్ద ప్రారంభించారని జర్మన్ వార్తాసంఘపు సైనిక విలేఖరి కలనలు ఎల్మెస్టూన్ హామర్‌గారు తెలిపారు. (4 వ పేజీలో)



రూజ్‌వెల్ట్‌కు ఫిలిప్స్‌లేఖ

అధ్యక్షులే బయటపెట్టినారట!

బ్రిటిష్ ఇండియాకార్యాలయం ఉద్యోగుల పరిశోధనల ఫలితాలు

న్యూయార్కు, సెప్టెంబరు 18 : 'న్యూయార్కు డెయిలీ మిర్రర్' పత్రికలో 'వాషింగటను రంకులరాటం' అనే శీర్షికతో వరుసగా తాను వ్రాస్తున్న వ్యాసావళియందు సోమవారంనాటి వ్యాసంలో డ్రూ పియర్సనుగారు ఇలా వ్రాశారు :

"భారతస్వాతంత్ర్యాన్ని సమర్థిస్తూ ఫిలిప్సు రూజ్‌వెల్టుకు వ్రాసినలేఖ మధ్యదారిలోనే బయటికి పొక్కి ఈ పత్రికపులకెక్కిన చిదంబర రహస్యాన్ని ఛేదించడానికి బ్రిటిషు రాయబార కార్యాలయంవారూ, మన ప్రభుత్వకార్యాలయంవారూ కూడా ఇంకా ఒకే సమయంగా యత్నాలపై యత్నాలు సాగిస్తూనే వున్నారు. మూడేళ్లు దేశీయాంగ కార్యదర్శియైన కార్డెల్ హల్లుగారు సమ్మతి దొరికినపై నిందమోపారు. కాని, ఆ ఆరోపణను మరెవరూ నమ్మినవారు లేరు. ఫిలిప్సు తమ ప్రభుత్వానికి అయిష్టుడని నిరూపిస్తూ సర్ ఓలాఫ్ కారోగారు ఇండియానుంచి లండనుకు పంపిన తంతివర్తనాన్ని పత్రికల్లో బయటపడగానే బ్రిటిషువారికి యెక్కడ లేని చెరైత్తిపోయింది. అకస్మాత్తు బ్రిటిషు రహస్యోద్యోగులూ, ఇద్దరు దొంగరోడీ వ్యవహార ప్రవీణులూ సరాసరి వచ్చి ఇక్కడి బ్రిటిషు ఇండియా కార్యాలయంలో దిగబడ్డారు. వచ్చీ రావడంతోనే వారు సదరు కార్యాలయంలోని ఫుల్స్కాప్ కట్టలన్నిటినీ తదేకదృష్టితో తిరగేసి మళ్లా తిప్పితిప్పి చూచి వేలిముద్రలను తీసుకొన్నారు. మరుసటిరోజు ఉదయం ఒక పైలును పగలగొట్టకూడా చూచారు. పర్యవసానంగా ఆ బ్రిటిషు అపరాధ పరిశోధకోద్యోగులు మొట్టమొదట హేన్రీ వాలెస్సుపై నిందమోపి, అటు తర్వాత చర్చిలుతో బేరాలకు మరింత చక్కటి స్థితిగతు లేర్పడుతవనే ఉద్దేశ్యంతో ఈ ఫిలిప్సులేఖ ప్రకటనను రూజ్‌వెల్టే స్వయంగా వాడుకొనవచ్చని చూచాయగా సూచిస్తూ, చిదంబర రహస్యాన్ని భేదించి అది బయటికి పొక్కిన మార్గాన్ని శ్వేతభవనంలోనే కనిపెట్టినట్లు చెప్పకొంటున్నారు. యూరపియన్ రాజ్యాంగతంత్రం అంత లక్షణంగా పనిచేస్తున్నదన్నమాట మనరాజ్యాంగతంత్రంకూడా అంతేనని వారు తలపోస్తున్నారు కాబోలు."

అసెంబ్లీలో విరామ ప్రశ్నలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 : కలకత్తానుంచి వచ్చిన ఒకవార్తను బట్టి కాంగ్రెస్ బ్రిటిషు ప్రభుత్వానికి గంపిన తంతివర్తనీ, ఫిలిప్సును అయిష్టుడిగా నిరూపిస్తూ ప్రకటించిన ప్రకటనను గురించి రెండు విరా

2-వ పేజీ చూడుడు

వసంతకాలంలో పార్లమెంట్ ఎన్నికలు

బ్రిటిష్ రాజకీయపక్షాల్లో అధికసంచలనం

లండన్, సెప్టెంబరు 16: రాబోవు ఎన్నికలు పార్టీపద్ధతిమీదనే జరగాలని కార్మిక పక్షం నిర్ణయించినందువల్ల రాజకీయ యంత్రాలయాలన్నీ కదలనారంభించాయి పూర్తిగా పని సాగడానికి మరికొంత కాలంపట్టినా, ఎన్నికలు రాబోవు వసంతకాలంలో జరుగవచ్చునని డెయిలీమెయిల్ పార్లమెంటరీ విలేఖరి వ్రాస్తున్నాడు. దేశ నిర్ణయం ఎప్పుడు తీసుకోబడుతుందో, ఏది ప్రధాన విషయంగ ఎంచబడుతుందో ఊహించ వీలు గానందున పార్టీ వ్యవహర్తలను క్లిష్ట సమస్యలు ఎదుర్కొంటున్నాయి

ఈ నెల 26 వ తేదీన పార్లమెంట్ సమావేశం కాగానే, ప్రభుత్వ సంకల్పం గురించి విశదీకరించవలసిందని పలువురు కోరవచ్చును. కాని ప్రభుత్వం ఎలాంటి ఖచ్చితమైన ప్రకటనచేయకపోవచ్చును.

నవంబరు ఆఖరులోపల ప్రస్తుత పార్లమెంటు గడువు హెచ్చింపబడాలి. ఇంతవరకూ ఏటా ఒకసారి పార్లమెంటుకు ప్రాణంపోస్తూ వచ్చారు. ఆ కార్యక్రమం నవంబరుమాసం పూర్తిఅయ్యేలోగా జరగాలి. ఈదఫా ఈ ప్రతిపాదన పథలో వచ్చినప్పుడు సంవత్సరంగాక 6 మాసాలకే పొడిగించాలంటూ ఒక సవరణ ప్రతిపాదన తేవాలని కొందరనుకుంటున్నారు. ఈసవరణ అంగీకరింపబడితే ఎన్నికలు ఎప్పుడు జరిగేది ఉజ్జాయింపుగా తేలుతుంది.

అకెన్ పట్టణంలో భీకర యుద్ధం

సీజ్‌ఫ్రీడ్ శ్రేణిపై ముట్టడులు

లండన్, సెప్టెంబరు 18 : అకెన్‌కు వాయవ్యంగా దాదాపు 6 మైళ్లదూరంలో అమెరికన్ ప్రథమసైన్య భాగాలు పెద్ద పెట్టున విజృంభించి సీజ్‌ఫ్రీడ్ శ్రేణిపైకి పురోగమించినవని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ఈ ముట్టడి ప్రారంభమైనప్పుడు డచ్చి-జర్మనీ సరిహద్దులోవున్న ప్రతిరక్షా టాంకులతో, సరళారవాణాలతో కిటకిటలాడిపోయింది.

అకెన్ వద్దకు, పట్టణంలోను ఇప్పటికే అతి భయంకరమైన యుద్ధం సాగుతున్నది. అకెన్ మొదలు స్టోల్ బర్గువరకు జరగిన జర్మన్ ఎరుదుబాడులను మిత్రసేనలు తరిమివేసినవి అకెన్‌కు తూర్పుగా పురోగమిస్తున్న మిత్రసేన తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొంటున్నది.

అమెరికన్ సైన్యం పెద్దయెత్తున సీజ్‌ఫ్రీడ్ శ్రేణిని సమీపిస్తున్నది. లక్సెంబర్గుకు ఈశాన్యంగా 19 మైళ్లలో ఎక్టర్‌నాక్ వద్దనూ, బోలెండార్ వద్దకూ, మిత్రసేనలు జర్మనీసరిహద్దును దాటి ఒకమైలుదూరం పురోగమించినవి. హాలెండులో మిత్రపారాషూట్ సేనలు దిగడం రైన్ ప్రాంతంలోని జర్మన్ ప్రతిఘటనను భిన్నాభిన్నం చేయడానికే అయివుంటుంది.

నార్వేకి ఉత్తరంగాకూడా మిత్రసేనలు పురోగమిస్తున్నవని 'ఆస్ట్రేలియా' కార్యాలయ ప్రకటన. బెల్‌ఫోర్టు కనుమవద్ద జర్మనులు తీవ్రపోరాటం సాగిస్తున్నారు. పెయింట్ లూప్ సర్‌మోన్, ల్యూక్ అనే పట్టణాలను మిత్రసేనలు పట్టుకున్నవి.

ప్రాన్సు బర్గ్‌కు, రైన్‌కు 50 మైళ్లకు మించిన దూరంలో ఆర్నిమ్స్, హోజ్వెన్ అనువూళ్ల మధ్యగావున్న బోరెన్ కనుమ

2 వ పేజీ చూడుడు

'ఏకత్వం, విశ్వాసం, క్రమశిక్షణ'

మహమ్మదీయులకు లీగ్ అధ్యక్షుని తిరుమంత్రం

జిన్నాగారి ఈద్ పండుగ శుభసందేశము

బొంబాయి, సెప్టెంబరు 19 : అ. భా. ముస్లింలీగు అధ్యక్షులైన యం. ఏ జిన్నాగారు ఈద్ పండుగ నాడు ఈ క్రింది సందేశాన్ని ప్రకటిస్తున్నారు :

"ఈ పవిత్ర, శోభన ముహూర్త దినం నాడు భారతదేశంలోని యావన్మంది ముసల్మానులకున్ను 'ఇద్ ముబారక్', శాంతి, సౌఖ్యము, సౌభాగ్యము, ఆయురారోగ్య విశ్వాస్యాభివృద్ధులు ఉత్తరోత్తర వృద్ధిగా లభించవలెనని ఆశాసిస్తున్నాను.

"పవిత్ర రంజానునెల ఇవ్వాడే ముగిసింది. మహా ఓర్పుతోనూ, అచంచల విశ్వాసంతోనూ నిర్దిష్టమయిన ప్రాయశ్చిత్తవిధుల నన్నిటినీ సాంగోపాంగంగా నెరవేర్చి మీరందరూ జయప్రదంగా బయటబడ్డారు. కండ్లు కాయలు కాచిపోయేటట్లు చిరకాలంగా ఎదురు చూస్తూ వచ్చిన ఈద్ సంభవదినం ఇల్లిదిగో వచ్చి యావత్తు ముస్లిం గృహసీమల్లోనూ ధగద్ధగలాడే మహోజ్వల సౌభ్యకిరణాలను వెదజల్లుతున్నది. ఈ సుదినం మనకందరికీ శాశ్వతి శాంతి సౌఖ్యాలను ప్రసాదించేటట్లుగా మనమందరమూ కలిసి ప్రార్థిద్దాము.

"కడచిన నా ఈద్ సందేశపు నాటికిన్ని నేటికిన్ని మధ్యకాలంలో మనజాతి ఒకే నిలువుగా గట్టి అభివృద్ధిని కనబరచింది. రోజుకు రోజూ మన బలము వృద్ధి అవుతూవచ్చింది. మన జాతీయ ప్రయోజనాభివృద్ధి విషయంలో యెటువంటి త్యాగాలకైనా సరే సిద్ధపడుతూ ముసల్మానజాతి అంతా నేను ఒకే మానవస్వరూపంగా ఏకీభవించిపోయిందని తెలుపుటకు నేను చాలా సంతోషిస్తున్నాను. పాకిస్థాన్ ప్రాంతంలోని రాష్ట్రాల యందంతటా సాంఘిక, విద్యా, ఆర్థిక, పారిశ్రామిక విషయాల్లో పునర్నిర్మాణం జరిపే క్రియా కాండను కూడా మన మిప్పుడుపక్రమించాము. మన నడిగడ్డలోనే మన అభివృద్ధికి ఆటంకకరంగా వుండిన వారితో మనము పట్టుదలపట్టి పోరాడవలసి కూడా వచ్చింది. ఇప్పటికైనా ముసల్మానులు తమ బాధ్యతలను గుర్తించినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. "కదిలిన కలం పోయిందేకాని అయిపోయింది కాని ఇప్పుడు మహ్మదీయులు" మోసగించడమంటే మాటలు కాదని ఈమధ్యనే ముల్తానులో జరిగిన ఉపయోగకలద్వారా ముసల్మానులు సోదాహరణంగా నిరూపించగలిగినందుకూడా నేను చాలా హర్షిస్తున్నాను. ఈ వాళ మనజాతి అంతా ఒకేముద్దగా ఏకీభవించిపోయింది.

"ప్రపంచమంతా, ముఖ్యంగా ఇస్లాము ప్రపంచమున్ను, భారతీయ ముస్లిముజాతి యున్ను ఇప్పుడు మహావిషమ ఘడియల్లో పడిపోయియున్న సంగతి మీరెరుగుదురు. మన స్వాతంత్ర్యము, మన అఖండత్వము, మన శ్రేయస్సు వీటినిగురించిన మహాక్లిష్ట సమస్యలతో మన మిప్పుడు డీడిక్కిలు కొట్టుకోవలసివచ్చింది. ఇది మన కొక

2 పేజీ చూడుడు

క్రిప్స్ ప్రతిపాదనలపై గాంధిజీ అభిప్రాయం

బ్రిటన్‌లో జరుగుచున్న అసత్యప్రచార విమర్శ

"మహాత్ముడు కోరేది ఇండియాకు వెంటనే స్వరాజ్యం"

హెరాల్డ్ అలెగ్జాండరు లేఖ

లండను, సెప్టెంబరు 18 ; హెరాల్డ్ అలెగ్జాండర్‌గారు మాంచెస్టర్ గార్డియన్‌లో ఈలేఖను వ్రాశారు : దిహాలాతీసే బ్యాంకు మీద బ్రిటిషువారు పన్నికరాని చెక్కు ఇచ్చారని గాంధీగారన్నారని వార్త వచ్చింది. ఇవాళ పన్నికరాని చెక్కు అని గాంధీగారన్నారుగాని దిహాలాతీసున్న బ్యాంకు అవలేదు. అది ఆ విలేఖరి స్వంతి కవిత్వం. అయితే ఆ సంగతి నేను సలుగురిలో చెప్పినందుకు విచారిస్తున్నాను.

ఇప్పుడు లేడీజర్లోగారొచ్చి అదిచెంగ చెక్కు అన్నారని అంటున్నారు. క్రిప్సు ప్రతిపాదన అంతర్యాన్ని గాంధీజీ ఎప్పుడు శంకించలేదు. యుద్ధానంతరం స్వాతంత్ర్యం ఇస్తామన్నారే మేము ఇప్పుడే ఇమ్మంటున్నాం అనే గాంధీగారు కోరేది.

లండను, సెప్టెంబరు 18 : కడచిన 4 సంవత్సరములలో ఫ్రాన్సు ఆక్రమణ ఖర్చుల క్రింద ఫ్రాన్సు ప్రజలు జర్మనీకి 35100 కోట్ల ఫ్రాంకులు చెల్లించినట్లు ఫ్రాన్సు బాంకి లెక్కలవల్ల తెలియుచున్నది.

హాలెండ్‌లో జర్మనులపరుగు

తొలిలక్ష్యాలు మిత్రవశమైనవా?

లండన్, సెప్టెంబరు 18 : హాలెండులో మిత్ర పారాషూట్ సేనలు దిగిన ప్రాంతంలో జర్మనులు దనీసం 13 గ్రామాలనుంచి. నివాసులనుంచీ పారిపోయి వెళ్లిపుంటారని అమెరికన్ సేనలలోవున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి తెలియజేస్తున్నాడు.

రమారమి ఉత్తరభాగంలో ఇంకా ఎన్ని గ్రామాలను నాజీ చెరనుంచి విమోచనం చేయగలిగిందో వర్తమానం రాలేదట. ఇక్కడవున్న జర్మన్ సేనలలో చాలా మంది పనివాళ్లు; అనుభవంలేనివాళ్లు: మిత్ర పారాషూట్ దళాలుపైన కనబడగానే. ఈ జర్మనులలోచాలా మంది పలాయనం ప్రారంభించారని కూడా ఈ విలేఖరే వ్రాస్తున్నాడు.

నిన్నా, ఇవ్వాళా కలసి బ్రిటిష్ కవచదళాలు విండ్‌హోవెన్ వద్ద దిగిన పారషూట్ సేనతో సంధిపు జరపడానికి దాదాపు 9 మైళ్లు ముందుకు పోయినవని 'సుప్రీమ్' కార్యాలయ ప్రకటన. హాలెండులో పారషూట్ల ద్వారా దిగిన మిత్ర సేనలకు గ్లయిడర్ల ద్వారా ఆదనపు సహాయం అందుతున్నది. ఉత్తర బెల్జియం సరిహద్దు వైపుగా పురోగమించిన బ్రిటిష్ కవచదళాలు పారషూట్ సేనలను కలుసుకో గలిగినవి. జనరల్ డెంప్సీ సేనలు వాకన్ స్వాధీనపు ఉత్తరంగా మూడుమైళ్లు పురోగమించి ఆల్ట్ అనే పట్టణాన్ని పట్టుకున్నవి.

అమెరికన్ సేనలు పోరాడుతున్న రంగంలో అకెన్ పట్టణాలనుంచి జర్మనులను వెనుకకు నెట్టివేయడమైనదని హాలెండులో జర్మన్ సేనల వెనుకభాగంలోవున్న విలేఖరి తెలుపుతున్నాడు. పారషూట్ దళాలను చూడగానే కొంతమంది జర్మనులు పారిపోయినప్పటికీ కొంతమంది జర్మనులు ఇప్పటికీ పోరాడుతూవున్నారు.

(2 పేజీ చూడుడు)

'ప్లయింగ్ డస్ట్‌బిన్'

బ్రిటిష్ రహస్యాయుధం

లండన్, సెప్టెంబరు 18: ఉత్తరఫ్రాన్సుపై దండయాత్ర జరిపినప్పుడు "ఫ్లయింగ్ డస్ట్‌బిన్" అనే రహస్యాయుధాన్ని బ్రిటిషువారు ఉపయోగించినట. దీన్నికూడా వాహనాలద్వారా కాల్చవలసిందేనట. ఇంచు మించు 'చర్చిల్‌టాంకు' మాదిరి వుంటుంది.



క్విబెక్ సంప్రదింపులు పూర్తికాలేదా?

బ్రిటిష్ ప్రధాని సంచారం అతిరహస్యంగా పుంచారు!

క్విబెక్, సెప్టెంబరు 18 : బ్రిటిష్ ప్రధాని చర్చిల్ ఇక్కడ్నుంచి బయల్దేరారు. గమ్యస్థానం ఎవ్వరికీ తెలీదు. ఆయన కార్యక్రమం, అంతా అతిరహస్యంగా వుంచారు.

అమెరికా అధ్యక్షుతో సమావేశం పూర్తికాలేదనీ, క్విబెక్ సమావేశం మొదటిఘట్టం మాత్రం అయిందనే అభిప్రాయాలు ప్రబలుతూ ఉన్నాయి. చర్చిల్‌గారు 'మత్స్యక్రీడ' జెల్లినారనీ, మొన్న జరిగిన 'ప్రాతిపదిక' సమావేశానికీ, ముందు జరగనున్న అత్యంత ప్రధాన సమావేశానికీ మధ్యనున్న గడువుకాలమును గడుపుతూ వున్నారనీ ఇచట చాలామంది విశ్వసిస్తున్నారు. ఈ ధోరణిలో ఊహాగానం విషయాల్లో అధికారులు వ్యాఖ్యానింప నిరాకరించారు.

చర్చిల్, రూజ్‌వెల్టుగార్లు, పత్రికా విలేఖరుల గోష్ఠిలో, గావించిన ప్రసంగాలు కొంతమంది విలేఖరులకు ఆశాభంగం కలిగించినవి. ఒక ఆరితేరిన విలేఖరి ఇలా అన్నారు : "ప్రపంచం అంతా ఏదో ఒక నివేదికను యెదురుచూస్తూ వుంది గనుక వీరిద్దరూ ఈ విధంగా ఏదో చెల్లడించారు. పదజాలాని కేమీ కొరతలేదు పెద్దపెద్ద సమాసాలు, మంచి మంచి మాటలు కోకొల్లలుగా వున్నాయి. అసలు సమావేశంలో ఏమి జరిగిందీ సూచనగా అయినా తెలియలేదు. బ్రిటిష్ విదేశాంగమంత్రి చర్చిల్ ప్రధానికి మామూలు నివేదిక లప్పించడానికే వచ్చారని బ్రిటిషు వర్గాలు అంటున్నా అసలు ఆయనరాకకు, అందులోనూ అవసరంగా రావడం, కారణం సరిగ్గా ఎవ్వరూ చెప్పలేదు. ఆయన ఆగమన కారణం, కర్తవ్యతీతం క్రమంగా తెలియగలదని నాకు గట్టినమ్మకం ఉంది"

భద్రతాకారణాలవల్ల ముందుముందు, చర్చిల్ రూజ్‌వెల్ట్‌గార్ల మధ్య జరుగు ఉత్తరప్రత్యుత్తరము విషయాలు ప్రజలకు తెలియకుండ పోవచ్చును.

ఇంగ్లండ్‌కు ఈడెన్‌రాక

18 వ తేదీ మధ్యాహ్నం విదేశాంగమంత్రి ఈడెన్ క్విబెక్‌నుంచి ఇంగ్లండ్‌కు తిరిగివచ్చారు. రాగానే బ్రిటిషుమంత్రివర్గ సమావేశానికి హాజరైనారు. క్విబెక్ సంప్రదింపులు, నిర్ణయాలు మొదలగు విషయాలగురించి బ్రిటిషుమంత్రివర్గానికి సమగ్ర నివేదిక సమర్పించారు. రాయిటర్.

లోకోద్ధరణసంఘ సహాయం

మాంట్రీల్, సెప్టెంబరు 18 : లోకోద్ధరణ సంఘ డైరెక్టర్ జనరల్ గవర్నరు లేమన్ గారిల్లా చెప్పారు :

ఇండియాలో కరువుకు ఆహారం సప్లయి చెయ్యాలని లోకోద్ధరణల సంఘంవారేమీ అనుకోలేదు అల్లా వారు నిర్ణయించేదాకా ఇండియాకు ఎల్లాటి సహాయం చెయ్యటానికి వీలు కాదు.

నాజీలమీదమెరుపుయుద్ధం

అమెరికా ప్రభుత్వం ప్రారంభించింది

లండన్, సెప్టెంబరు 16 : అమెరికాలోని నాజీపార్టీకుట్ర, అమెరికన్ ప్రభుత్వం మెరుపుయుద్ధం ప్రారంభించిందనీ, ఈ సందర్భంలో 174 మంది జర్మన్ అనుకూలురపై అభియోగం తేబడిందనీ డెయిలీ ఎక్స్‌ప్రెస్ న్యూయార్కు విలేకరి వ్రాస్తున్నాడు.

పదేళ్లు శిక్ష

నేరస్థులని రుజువైతే వీరికి ఒక్కొక్కరికి 10 సంవత్సరాల జైలు, 2000 పౌనల జరిమానా విధింపబడుతుంది. ఈపార్టీ 1933 నుంచీ అమెరికాలో పనిచేస్తూ వుందనీ, జర్మన్ రాయబార కార్యాలయాలు వీరికి సహాయపడినవనీ తెలుస్తున్నది.

ఫ్రాన్స్ భవిష్యత్తు

ఫ్రెంచిపత్రికల ఆందోళన

ప్రపంచ పెద్దరాజ్యాల్లో స్థానంకావాలట

డిగాలీ ఫ్రెంచి ఆశయాల గురించి చేసినప్రసంగాన్ని ఫ్రాన్స్‌లోని పత్రికలు అన్నీ, అమోదించాయి. ఇదివరకెన్నడు పత్రికల్లో, ఒక ఉపన్యాసంమీద, ఇంతటి ఏకాభిప్రాయంలేదు.

కన్సర్వేటివ్ పత్రిక 'ఫిగారో' మొదలు కమ్యూనిస్టుపత్రిక 'హ్యూమనైటే' వరకూ, ఫ్రాన్సుకు పెద్దరాజ్యాల సమావేశాల్లో సముచితస్థానం కావాలని అందోళన చేస్తున్నాయి. క్విబెక్ సమావేశంలో ఫ్రాన్సుకు, ప్రధానసంప్రదింపులలో సరియైన స్థానాన్నిచ్చే విషయమై, అనుకూల నిర్ణయం జరగాలని ఒకపత్రిక వ్రాస్తోంది.

అప్పుడే పోయినట్టు రాయబార కార్యాలయం పారిస్ వచ్చేసింది.

వ్యాకరి
పడుదరోడు
తిరుచినాపల్లి

కార్యాలయము
129 పెద్దబజారు
తిరుచినాపల్లి

అత్యుత్కృష్ట విజ్ఞాపనపత్రము

ఆభరణములకు ప్రసిద్ధి చెందినది

అన్నిపూళ్లలో షరాబువ్యాపారులవద్ద దొరకును.

నమ్మకమైన సీసీలాట్లు

కావలెను

పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో ముఖ్యమైన పట్టణములందు, గౌరవమైన కమిషన్ మరకులపైన, యునైటెడ్ యిండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్ తరఫున ప్రాతినిధ్యము వహించి పని చేయుటకు పలుకుబడిగలవారు కావలెను.

ప్రతి సంవత్సరము కొంత ప్రమాణములో మాతన వ్యాపారము గ్యారంటీ చేయగలవారిని, ఈ జిల్లాలలో దేనియందైన గాని, లేదా జిల్లాలన్నిటికి గాని జీతముపైన తమ యిన్సెంటివ్ గా నియమించుటకు కంపెనీవారు యోచించుచున్నారు.

వయస్సు, లోగడ అనుభవము మొదలైనవి తెలియపరచుచు, వివరములను దిగువ అడ్రసుకు పంపుకొనవచ్చును.

బ్రాంచిమేనేజరు,
యునైటెడ్ యిండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, కాకినాడ.

కాళిస్థితం అస్తకం.

నెల్లూరుజిల్లా గూడూరు కోర్టులో రైల్వేస్టేషనుకు సమీపం కలెక్టరు ఆఫీసుకు పడమట నీరారెడ్డి పల్లెకు పోవురోడ్డు ప్రక్కన నా కాళిస్థితం 62 అంకణము న్నది కావలసినవారు యీ క్రింది అడ్రసుకు వ్రాయకోరుతాను.

సి. సి. సుబ్బయ్య,
గూడూరు పోస్టు, నెల్లూరుజిల్లా

నోటీసులు

శ్రీకాకుళం సబ్-కోర్టులో
O. S 54/37 E. P. 28/43

డిక్రీహోల్డర్లు:-నల్లాన బూసన్నాయుడు వగయిరా.

జడ్జిమెంటు డెట్టర్లు:—గట్టి చిరంజీవులు వగైరా.

పై నెంబరు డిక్రీ మొత్తం రూ.బట్టే నిమిత్తం డిక్రీహోల్డర్లు ప్రతివారులు తా॥ పాలకొండ తాలూకా అక్కరాపల్లి, సంతకవిటగిరి చిన్నయ్యపేట, సంతకవిట, కరికిపాడు, గోవిందపురం, ముకుందపురం గ్రామములలోని భూములు నేలంకు తీస్కొనివచ్చినారు. గాన వలయువారు పూర్తి వివరములు శ్రీకాకుళం సెంట్రలు బజారు ఆఫీసులో కనుక్కుని 30-10-1944 తేదిని వేలంలో పాడుకోవలెను.

శ్రీకాకుళం, 10-9-44 } జి. వి. ఆర్. జోగరావు, డిక్రీహోల్డర్లతరపు అడ్వకేటు

ప్రెమియర్ లైఫ్ అండ్ జనరల్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.

రిజిస్టర్డు ఆఫీసు:
ప్రెమియర్ యిన్సూరెన్సు బిల్డింగ్సు, మదరాసు.

ఇందుమూలమున తెలియపరచునదేమనగా,

పాలిసీహోల్డర్లలో నుండి పరిపాలక వర్గమునకు యిద్దరు డైరెక్టర్లను యెన్నుకొనుటకుగాను, మదరాసు, జి. టి 289 తంబు చెట్టివీధియందున్న కంపెనీ రిజిస్టర్డు ఆఫీసులో, 1944 డిశంబరు 23-వ తేదీ శనివారము ము॥ 2 గం॥లకు పై కంపెనీ పాలిసీహోల్డర్ల మీటింగు జరుగును.

డైరెక్టరు యెన్నికకు నిలవదలచుకొన్నవారు, బోనసుతో సహా, కనీసము రు 3000/-లకు భీమాచేసిన పాలిసీలు కలిగియుండి, సదరు పాలిసీలు కనీసము మూడుసంవత్సరములైనను అమలులో నుండవలెను.

డైరెక్టరు పదవికి దరఖాస్తులు మీటింగుకు రెండువారములు ముందుగా చేరునట్లు కంపెనీ రిజిస్టర్డు ఆఫీసుకు రిజిస్టరు పోస్టు ద్వారా పంపవలెను.

మీటింగుకు హాజరు కావలచిన ప్రతి పాలిసీహోల్డరు, ప్రవేశపు సర్టిఫికెటుకు దరఖాస్తు పెట్టుకొనవలెను. సదరు దరఖాస్తు మీటింగుకు రెండువారములు ముందుగా కంపెనికి చేరునట్లు పంపుకొనవలెను. యెన్నిక తేదీకి కనీసము ఆరుమాసములకు తక్కువకాకుండ జారీచేసిన భీమా పాలిసీ దరఖాస్తుదారు కలిగియున్నట్లు తృప్తిపడిన తరువాత కంపెనీవారు ప్రవేశపు సర్టిఫికెటును, మీటింగుకు కనీసము ఒక వారము ముందుగా జారీచేయుదురు. ప్రవేశపు సర్టిఫికెటు ఒకరిది మరియొకరికి మార్చుట కనుకూలదు.

డైరెక్టర్ల యెన్నికకు ఓట్లు స్వయముగా గాని, ప్రాక్సీద్వారాగాని యివ్వవచ్చును. ప్రాక్సీ, నియమించువారి స్వదస్తూరిలో, ఈ కంపెనీ పాలిసీహోల్డరుకేగ యుండి కంపెనీ రిజిస్టర్డు ఆఫీసులో మీటింగుకు ఒక వారము తక్కువగాకుండ దాఖలుచేయబడవలెను. ఏ పాలిసీహోల్డరుగూడ, తనకు యెన్ని పాలిసీలు వున్నను ఒక ప్రాక్సీ కంటె యెక్కువ నియమించగూడదు. ప్రాక్సీ ఫారములు దరఖాస్తు మీద సప్లయిచేయబడును.

బోర్డువారి ఆజ్ఞమీద
ఎం. ఎస్. బసవరాజయ్య,
12-9-1944. జనరల్ మేనేజరు.

ఇప్పటిలో మిక్కిలి చౌకరకము
మంచి కాంతి! నాణ్యమైనది!
ఇండియన్ స్టార్లు
వజ్రములు (రిజిస్టర్డు)
ఎన్. జే. సుబ్రహ్మణ్య చెట్టి,
జూయలర్, బిగ్ బజార్, ఎదురుగా చర్చి,
కేదలాగు పదవము.

మనవి

కాగితము వగయిరాలకునూ, కొన్ని వస్తువులకునూ ధరలు విపరీతముగా పెరిగిపోవుటచే మాగ్రంథములకునూ, కొన్ని మందులకునూ 1-8-44 తేదీ నుండియు ధరలను అధికము చేయవలసివచ్చినదని వినయముగ మనవి చేయుచున్నారము.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి. (M. S. M. Ry)

గంటల పంచాంగం

తారణ సం॥ ఆశ్వయుజ శు॥ తృతీయ
1944 సం॥ సెప్టెం 20 బుధవారం
బు॥ తృ రా 10.56 చిత్త ప 4-14 వర్జ్యం రా 10 21 మొ 12 5 కు.
శు॥ చవితి సెప్టెంబరు 21 గురువారం
శు॥ న రా 12-17 స్వా సా 6-15 వర్జ్యం రా 12-16 మొ 1-58 కు.

తారణ సం॥ ఆశ్వయుజ శు॥ తృతీయ
బుధవారము

ఆహారసమస్య

భారత ఆహారపస్తుస్థితి ఇప్పటికి ఇంకనూ, అసంతృప్తికి ఆదుర్దాకు కారణముగ నున్నదని దినమూ వచ్చు వార్తలవల్లనే గాక, అధికారప్రముఖుల ప్రకటనలవల్ల వ్యక్తమవుచున్నది. బ్రిటిషు ఆహారమంత్రివర్గ కార్యదర్శి అయిన సర్ హెన్రి ఫ్రెంచి గారు, భారతదేశ ఆహారపరిస్థితిని పరిశీలించుటకు దేశములో అనేక ప్రాంతములను సందర్శించిరి. తమ సంచారఫలితముగా ఏర్పడిన అనుభవాభిప్రాయములను, ఆధారము చేసికొని భారతప్రభుత్వముతో చర్చించి ఆ పైన బ్రిటిషు ప్రభుత్వమునకు తమ నివేదికను సమర్పించెదరు. సర్ హెన్రీ ఫ్రెంచిగారు తమ సంచార సమయములో తెలిసికొన్న వాటిని స్పష్టముగా విప్పి చెప్పక పోయినప్పటికీ కూడ ఆహారసమస్య ఇంకను గడ్డుగానే యున్నదని సూచనగా మాత్రము తెలియజేసిరి. శుక్రవారమునాడు లాహోరు పత్రికా విలేఖరుల సమావేశప్రసంగములో, "ఈయేడు భారతదేశములో మరల క్షామము వచ్చే సూచనలున్నవా?" అని ఒకరడిగిన ప్రశ్నకు సమాధానముగ "నేనే మిజ్యోతిష్కుడనా" అని చెప్పి తప్పించుకొనిరి గాని, నిర్ధారణగ అవును కాదని చెప్పలేదు. అదనపు ప్రాంతముల వారు లోటుప్రాంతముల వారికి సరఫరా చేయుట అత్యవసరమని చెప్పిరి. అంతేకాక ప్రపంచ ఆహారపదార్థములలో పెద్ద మొత్తము భారతదేశము దిగుమతి అవవలెనని, బియ్యము విషయములో మన ఉత్పత్తిఅభివృద్ధి మీదనే ఆధారపడవలసియున్నదనీ, ప్రజాసహకారము లేనిదే కంట్రోలు విధానము జయప్రదముగా నడచి ఫలప్రదము కాజాలదనిరి. అనగా, విదేశములనుండి దిగుమతి, రవాణా సౌకర్యములు, సక్రమ కంట్రోలు విధానము ఆహారసమస్యకు అవసరమని సర్ హెన్రీ ఫ్రెంచిగారి దృఢాభిప్రాయము.

ఈ విషయము లన్నిటిలో కూడ ప్రప్రథమమునుండి ప్రభుత్వము అవసరమైన శ్రద్ధను చూపలేదని వేరే ఇపుడు చెప్ప నవసరము లేదు. యుద్ధము ఆరంభమైన తక్షణమే, ఇంగ్లండులో ప్రభుత్వము దేశమునందున్న యావత్తు ఆహారవస్తువులను స్వాధీనపరచుకొని, దిగుమతులన్నీ తానై చేసినది. అక్కడ అమలు జరిపిన ఆహారవస్తు కంట్రోలు విధానము వల్ల ప్రతివ్యక్తికీ పదార్థములు సమముగ అందుటయే గాక, ఈ అయిదు సంవత్సరాలలో జీవితావసర వ్యయము తక్కువ ప్రమాణములో నిలబడియున్నది. ఇక్కడ మన సందర్భము వేరు. బర్మా యుద్ధము ఆరంభము కాగానే, కట్టడిపోయిన బియ్యము దిగుమతుల లోటును భర్తీచేయుటకు భారత ప్రభుత్వము ఒక విశుద్ధ ఏర్పాటును చేయలేదు. రాష్ట్రకేంద్రప్రభుత్వములమధ్య సేగాక కేంద్రప్రభుత్వ వివిధశాఖలలోనే సమన్వయ సహకారములు కుదరక పోయెను ఈ సంగతిని మొన్న ఆహార సభ్యుడు సర్ జె.పి. శ్రీవాస్తవగారు బొంబాయి వర్తకసంఘమువారి నివేదికకు ప్రత్యుత్తరము ఇచ్చుచూ ఒప్పుకొనిరి. ఆహారవస్తు సేకరణ, పంపకము జయప్రదముగా జరుగుటకు, రాజప్రతినిధి కార్యవర్గ ప్రత్యేక కమిటీ ఒకటి ఏర్పాటు చేయబడినదని తెలుపుచూ, "అధికాహార ఉత్పత్తి వేరే శాఖకు సంబంధించినదనీ, రవాణాసౌకర్యముల ఏర్పాటు యుద్ధ రవాణా శాఖకు చెందినదనీ, ధరనిర్ణయము చేయునది ఆర్థికశాఖకు చెందినదనీ" తెలిపి ఈ శాఖలన్నియూ సమన్వయముగా పనిచేసినగాని, భారతదేశము యావత్తుకు అనువైన విధానము అవలంబించుటకు సాధ్యముకాదని, ఇపు డేర్పడిన ప్రత్యేక కమిటీవల్ల అది సాధ్యపడవచ్చుననిరి.

దిగుమతులు ఎక్కువ కావలెనన్న సూచనతో ఏకీభవించుచూ గ్రిగరీ నివేదికను ఆచరణయందు పెట్టించుటకు ప్రభుత్వమునకు నచ్చచెబుతున్నామనిరి. గ్రిగరీ కమిటీవారు ఒక మిలియను టన్నుల ఆహారవస్తువులు దిగుమతి కావలెనని, అంతకు సగము నిలువయుండవలెనని సూచన చేసిరి. ఆహారసభ్యుని ప్రకటన ప్రకారము ఈ నెలాఖరుకు పూర్తి అయ్యే 12 నెలలలో 8 లక్షల టన్నులు మాత్రమే దిగుమతి అవునని చెప్పిరి. కాబట్టి దిగుమతులను హెచ్చించుటకు అవసరమైన నౌకాసదుపాయములు పొందుటకు బ్రిటిషు ప్రభుత్వముమీద భారత ప్రభుత్వము ఒత్తిడి తీసికొని రావలెను. గ్రిగరీ కమిటీ రిపోర్టువారు చెప్పినట్లు సామాన్యపౌర ఆహార అవసరములు కూడ యుద్ధప్రయత్నములో ప్రధాన స్థానమును కలిగియున్నవి. భారత ప్రభుత్వము ఈ సత్యమును గుర్తించకపోవుట వల్లనే ఆహారసమస్య పరిష్కార విషయములో క్లిష్టపరిస్థితు లేర్పడినవి. కేంద్రముననే కనక జాతీయ ప్రభుత్వమున్న ఈ విధమైన పరిస్థితులు ఏర్పడ నిచ్చి యుండెడిది కాదు. అందువల్లనే గాంధీజీ, సంపూర్ణ సివిలు ప్రభుత్వాధికారమిచ్చిన చాలునని చెప్పి యుండెను. ఆహారసమస్యకు రాజకీయములకు సంబంధము లేకపోయిన బొగుండు నని సర్ హెన్రీ ఫ్రెంచిగారనిరి. పక్షరాజకీయము లని వారభిప్రాయమైతే వారు చెప్పినది కాదనుటకు వీలులేదు. కాని భారతి రాజకీయములు అసలు పరిపాలనాధికారమునకు సంబంధించిన వని వారెరుగరా? కంట్రోలు విధానమునకు అత్యవసరమని వారు చెప్పిన ప్రజాసహకారము ప్రజావిశ్వాసము పొందిన ప్రభుత్వమునకే లభ్యము కాగలదని వారికి తెలియకనా? తమ సంచారములో ఆహారపరిస్థితేగాక ఈ సంగతిని కూడ గ్రహించియుందురు. అయితే తమ ఉద్యోగ హోదానుబట్టి ఆ విషయములో మౌనము వహించవలసివచ్చినది.

ఇండియాకు బ్రిటను ఋణము

సరుకులు సర్వీసులరూపంగా చెల్లుబడి

మాంచెస్టరు గార్డియనుపత్రిక సంపాదకీయము

లండన్, సెప్టెంబరు 16: "భారతదేశ ఋణము" అను శీర్షికను మాంచెస్టరు గార్డియనుపత్రిక సంపాదకీయము వ్రాయుచు గత యుద్ధానంతరము బ్రిటను అమెరికా సం॥ రా॥ములకు చెల్లింపవలసివచ్చిన యుద్ధఋణం మంత్ల పెద్దదిగా పెరిగిపోయిన ఈ ఋణమును యెట్లుతీర్చవలనో వివరించుచున్నది.

1919 సంవత్సరమునందు కంటె యిప్పుడు బ్రిటను ఆదాయవనరులు చాల తగ్గిపోవును. ఋణములు విపరీతంగా పెరిగిపోవును. యుద్ధము నేసినందుకు ప్రతిఫలంగా బ్రిటను కోరదగిన కోర్కెలేమియూ ఈ మాటు లేవు అని పత్రిక చెప్పుచు ఇరువురు మిత్రులను, స్వేచ్ఛలను భారతదేశము అపరిమితంగా ఉపయోగించుకొను శక్తిని యికమీదట కలిగింపవలసియున్నది' అని ఊహాగానము చేయుచు యిట్లు వ్రాయుచున్నది: వాస్తవిక యుద్ధపరిస్థితుల మూలకంగా 1939 సం॥ పు ఒడంబడిక యందలి కొప్పమొత్తములో కొన్నిక్రమమైన బాపతులు, కొన్ని అక్రమమైన బాపతులు, కొన్ని కేవలము విపరీతమును, దురూహ్యమైన బాపతులు చేర్చబడినవి. ఈ యుద్ధసమయ ఆర్థికవిధానము మూలకంగా భారతదేశములో నోట్ల నెలామణి విపరీతంగా పెరిగిపోయెను. రూపాయి టేబుసు లంకె యేర్పరచబడెను. ఈ పరిస్థితులవల్ల తమ పొందికను ఉపయోగించుకొను సమయము వచ్చినప్పుడు భారతీయుల ద్రవ్యమునకు లభించు సరుకులకంటె మన ద్రవ్యమునకు చాల తక్కువ సరుకులు లభించెను. లండనులోనున్న కేవలద్రవ్యము తాము చేసిన త్యాగమునకు కొంతవరకు పరిహారముగా నున్నదని భారతీయులు తలచుచున్నారు. కాని యుద్ధములో చేసిన త్యాగముల నాధారము చేసికొని (ఈ త్యాగము మనదైనగాని, భారతదేశమునదైనగాని) ఏ దేశమూ ఆర్థిక సంబంధములను కోర్కెలు కోరుటెంతమాత్రమును సమంజసము కాదు.

సరుకులద్వారానే ఋణము చెల్లింప వీలగును

మొత్తం యుద్ధఖర్చులను భరించు బాధ్యత సమష్టిగా మిత్రదేశములవారందరిపైనున్నది ఈనాటి పరిస్థితులలో మనవాటాకంటె మనము యెక్కువ భరించితిమి యుద్ధానంతరం పరిష్కారము జరుగు సమయము వచ్చినప్పుడు ఈ విషయము ఆలోచింపబడును. కాని భారతీయులు న్యాయముగా ప్రవర్తించు ఋణప్రదాతలుగా నుండుచో మనము న్యాయముగా ఋణములు తీర్చువారముగా నుందుమని భారతీయులు కనుగొందురు. మనము తీర్చవలసినదానిని తీర్చెదము. కాని, ఒక దేశము మరియొక దేశమునకు చెల్లించు విధము సరుకులు, సర్వీసుల ద్వారా మాత్రమేయని ఈ మాటు మనము మరువరాదు.

తమకు రావలసిన ద్రవ్యమును చెల్లింపవలసిన దని భారతీయు లడుగునప్పుడు బ్యాంకుల ఖాతాలద్వారా బ్యాంకు కోశాధికారి మామూలుగా వేయు ప్రశ్నలు వేసెదము. ఏరూపమున దానిని నీవు పుచ్చుకొనెదవు? అని ప్రశ్నించెదము. స్టర్లింగ్ ఋణములు బ్రిటిషు సరుకుల మూలకముగానూ సర్వీసుల మూలకముగానూ మాత్రమే చెల్లింపబడగలవను విషయమును మార్చుటకు వీలుకలదు. స్టర్లింగు నిలువలలో ఏకొంత భాగమైనను అన్యత్ర ఖర్చుచేయబడిన యెడల యితరదేశములకంటె మన మంత యెక్కువ ఎగుమతి చేయవలసియుండును కోటానుకోట్ల పౌండ్లు పోగుకొన్న తమ ధనమును బ్రిటిష్ పారిశ్రామికుల కిచ్చివేసుటవేల ఆర్డర్లుగా పెంచినప్పుడే ఈ ద్రవ్యమును చెల్లుపుచ్చుకొను అవకాశము భారతదేశమునకు వుండును. ఇది అన్యాయము ఏ భారతీయుడైనను సూచించుచెడల, అకడు కేవలము అసందర్భంగా మాట్లాడుచున్నాడని చెప్పవలసియున్నది.

బొంబాయి ప్రణాళికవంటి గొప్ప పునర్నిర్మాణ ప్రణాళికలను తయారు చేయుచున్న భారతీయులున్నారు. ఆధునిక పద్ధతులలో వ్యవసాయమును, పరిశ్రమలను అభివృద్ధిచేయుటకు బ్రిటిష్ యంత్రసామగ్రి విశేషముగా కావలసివచ్చును. వినను ఒక్కవిషయము గమనింపవలసియున్నది. ఈ బ్రిటిషు యంత్రసామగ్రికి యింత గొప్పమొత్తము, అనగా 80 కోట్ల పౌండ్లు లభ్యముకావు. భారతదేశపు అధిక చలామణివల్ల సమం కలుగకుండుటకై దానిలో విశేషభాగమును ప్రత్యేకింపవలసియుండును. ఆ స్టర్లింగ్ నిలువలలో భారత టెక్నీషియనులను తయారుచేయుటకున్నట్లు బ్రిటిష్‌వర్తకులకు చాలద్రవ్యమును వినియోగించుట ప్రయోజనకరముగానుండును. ఇందులకుగాను ఒక పరిష్కారమును వచ్చుట సులభసాధ్యముకాదు. కాని ఇక్కడ మన సందర్భము వేరు. బర్మా యుద్ధము ఆరంభముకాగానే, కట్టడిపోయిన బియ్యము దిగుమతుల లోటును భర్తీచేయుటకు భారత ప్రభుత్వము ఒక విశుద్ధ ఏర్పాటును చేయలేదు. రాష్ట్రకేంద్రప్రభుత్వములమధ్య సేగాక కేంద్రప్రభుత్వ వివిధశాఖలలోనే సమన్వయ సహకారములు కుదరక పోయెను ఈ సంగతిని మొన్న ఆహార సభ్యుడు సర్ జె.పి. శ్రీవాస్తవగారు బొంబాయి వర్తకసంఘమువారి నివేదికకు ప్రత్యుత్తరము ఇచ్చుచూ ఒప్పుకొనిరి. ఆహారవస్తు సేకరణ, పంపకము జయప్రదముగా జరుగుటకు, రాజప్రతినిధి కార్యవర్గ ప్రత్యేక కమిటీ ఒకటి ఏర్పాటు చేయబడినదని తెలుపుచూ, "అధికాహార ఉత్పత్తి వేరే శాఖకు సంబంధించినదనీ, రవాణాసౌకర్యముల ఏర్పాటు యుద్ధ రవాణా శాఖకు చెందినదనీ, ధరనిర్ణయము చేయునది ఆర్థికశాఖకు చెందినదనీ" తెలిపి ఈ శాఖలన్నియూ సమన్వయముగా పనిచేసినగాని, భారతదేశము యావత్తుకు అనువైన విధానము అవలంబించుటకు సాధ్యముకాదని, ఇపు డేర్పడిన ప్రత్యేక కమిటీవల్ల అది సాధ్యపడవచ్చుననిరి.

దిగుమతులు ఎక్కువ కావలెనన్న సూచనతో ఏకీభవించుచూ గ్రిగరీ నివేదికను ఆచరణయందు పెట్టించుటకు ప్రభుత్వమునకు నచ్చచెబుతున్నామనిరి. గ్రిగరీ కమిటీవారు ఒక మిలియను టన్నుల ఆహారవస్తువులు దిగుమతి కావలెనని, అంతకు సగము నిలువయుండవలెనని సూచన చేసిరి. ఆహారసభ్యుని ప్రకటన ప్రకారము ఈ నెలాఖరుకు పూర్తి అయ్యే 12 నెలలలో 8 లక్షల టన్నులు మాత్రమే దిగుమతి అవునని చెప్పిరి. కాబట్టి దిగుమతులను హెచ్చించుటకు అవసరమైన నౌకాసదుపాయములు పొందుటకు బ్రిటిషు ప్రభుత్వముమీద భారత ప్రభుత్వము ఒత్తిడి తీసికొని రావలెను. గ్రిగరీ కమిటీ రిపోర్టువారు చెప్పినట్లు సామాన్యపౌర ఆహార అవసరములు కూడ యుద్ధప్రయత్నములో ప్రధాన స్థానమును కలిగియున్నవి. భారత ప్రభుత్వము ఈ సత్యమును గుర్తించకపోవుట వల్లనే ఆహారసమస్య పరిష్కార విషయములో క్లిష్టపరిస్థితు లేర్పడినవి. కేంద్రముననే కనక జాతీయ ప్రభుత్వమున్న ఈ విధమైన పరిస్థితులు ఏర్పడ నిచ్చి యుండెడిది కాదు. అందువల్లనే గాంధీజీ, సంపూర్ణ సివిలు ప్రభుత్వాధికారమిచ్చిన చాలునని చెప్పి యుండెను. ఆహారసమస్యకు రాజకీయములకు సంబంధము లేకపోయిన బొగుండు నని సర్ హెన్రీ ఫ్రెంచిగారనిరి. పక్షరాజకీయము లని వారభిప్రాయమైతే వారు చెప్పినది కాదనుటకు వీలులేదు. కాని భారతి రాజకీయములు అసలు పరిపాలనాధికారమునకు సంబంధించిన వని వారెరుగరా? కంట్రోలు విధానమునకు అత్యవసరమని వారు చెప్పిన ప్రజాసహకారము ప్రజావిశ్వాసము పొందిన ప్రభుత్వమునకే లభ్యము కాగలదని వారికి తెలియకనా? తమ సంచారములో ఆహారపరిస్థితేగాక ఈ సంగతిని కూడ గ్రహించియుందురు. అయితే తమ ఉద్యోగ హోదానుబట్టి ఆ విషయములో మౌనము వహించవలసివచ్చినది.

గుండ్లకమ్మ ప్రాజెక్టు

వాయిదా పడలేదు

బి॥ రైతుసంఘ కార్యవర్గ తీర్మానము

నిడుబ్రోలు, సెప్టెంబరు 18: గుండ్లకమ్మ ప్రాజెక్టును యుద్ధానంతరంవరకు వాయిదా వేయడం గర్హిస్తూ, ఎటువలను సహకార సంస్థద్వారా మండలమున కక్షతటికీ స్థాపించవలెనని కోరుతూ, కనీసం రైతుకుటుంబ ఖర్చులకు 4 బస్తాలు, వ్యవసాయపు ఖర్చులకు 2 బస్తాలు వుంచి మిగత ధాన్యాన్ని విక్రయము చేయడమే సబబనీ నేను రాసూ నీడు విద్యాలయంలో కూడిన గుంటూరు జిల్లా రైతుసంఘ కార్యవర్గం తీర్మానించింది సభకు శ్రీ గో. వెంకటసుబ్బయ్యగారధ్యక్షత వహించిరి. (స్వ. వి.)

ఆంధ్రవిశ్వవిద్యాలయ సెనేటుకు

మద్రాసు అసెంబ్లీనుండి ఎన్నికలు

గుంటూరు, సెప్టెంబరు 18: మద్రాసు అసెంబ్లీనుండి ఆంధ్రవిశ్వవిద్యాలయ సెనెటుకు ఎన్నికలు జరిగాయి. ఈ క్రిందివారు ఎక్కువ ఓట్లతో ఎన్నుకోబడ్డారు. ఓట్లు ఈదినము లెక్కపెట్టబడెను.

(1) శ్రీయుత వెజవాడ గోపాలరెడ్డి ఎం. ఎల్. ఎ; (2) కట్టూరు సుబ్బరావు (3) కూర్మయ్య ఎం. ఎల్. ఎ. (స్వ. వి.)

గుంటూరు, సెప్టెంబరు 18: కృష్ణాజిల్లా స్థానికసంస్థల పక్షమున శ్రీ కె. వి. రమణయ్యనాయుడు బి. ఎ. బి యల్. బందరు మునిసిపల్ చేర్మెన్‌గారు సెనెటుకు ఎన్నుకోబడిరని ఆంధ్రవిశ్వవిద్యాలయ రిజిస్ట్రార్‌గారు తెలియజేస్తున్నారు.

దాకి యిప్పటినుండి మనము సన్నాహములు చేయవలసియున్నది."

భారత వర్గముల తీవ్ర నిరసనము

మాంచెస్టరుగార్డియను వ్రాసిన ఈ పై సంపాదకీయ వ్యాసమును లండనువదలి భారతవర్గములవారు తీవ్రముగా విమర్శించిరి.

వ్యవసాయము విషయమై విచారించుటకేర్పరుపబడిన రాయల్ కమిషను సభ్యుడును, భారతదేశ ఆర్థిక విషయములపై ప్రమాణముగా నెంచబడుచున్న ప్రముఖుడు డా. ఎన్. గంగూలీగారు వ్యాసమును తీవ్రముగా విమర్శించుచు యిట్లు చెప్పిరి: మొదటినుండియు భారత స్వాతంత్ర్యమునకు అనుకూలముగానున్న మాంచెస్టరుగార్డియను పత్రిక యిట్టి వ్యాసము వ్రాయుట నాకు దిగ్భ్రమ కలిగించెను. బ్రిటిషువారి సదుద్దేశ్యములు యెడల భారతీయులకు విశ్వాసముకలుగుటకు ఈ పత్రిక చేసినంత పని మరేపత్రికయు చేసియుండలేదు. ఆర్థిక సమస్యల సందర్భమున ఉత్తమోత్తములగు మన బ్రిటిషుమిత్రులు సైతము భారతదేశ స్వాతంత్ర్యము విషయమై తాము గావించిన ఉదారములను వాగ్దానములను, ప్రకటనలను మరచి కన్సర్వేటివు పక్షమువారిలోను, లండన్‌నగర వ్యాపారస్థులతోను ఏకమనుదురని యిందువల్ల నాకు రూఢియైనది. స్టర్లింగ్ నిలువల రూపమున భారతదేశమునకు విశేషధనము కలదని పత్రిక అంగీకరించుచున్నది. కాని బ్రిటిషు సరుకులకు, సర్వీసులకు బ్రిటను పేరతప్ప చెక్కుచ్రాసి యివ్వ వీలులేదని సంకోచమువంతయు లేక పత్రిక భారతీయులకు చెప్పుచున్నది. ఈ మాటలలో వెదరింపు గర్భితముగా నున్నది. కలియుద్ధానంతరము అమెరికా ఋణమునకు పట్టినగతియే ఈ యుద్ధానంతరము భారతదేశ ఋణమునకు పట్టవచ్చును.

అధికచలామణివల్ల నష్టం క్రమంగకుండ చేయుటకు ఈ ముత్తములలో విశేషభాగము కావలసివచ్చునని పత్రిక వ్రాసిన వాక్యమును పురస్కరించుకొని గంగూలీగారిట్లు చెప్పిరి: పత్రిక గావించిన ఈ ప్రకటనవల్ల భారతదేశము యితరులు తనకు బాకీపడియున్న దేశముగాక, ఇతడుబాకి తాను బాకీపడిన దేశముగా మారునని చెలామణి కంట్రోలును గూర్చియు మారకపు రేట్లను తెలివితేటలతో మార్చుటను గూర్చియు తెలిపినవారలవరు సులభముగా గ్రహింపగలరు.

ఋణసమస్యకు సంబంధించిన ఈ విషయమును భారత రాజకీయాశయములను విఘాతముచేయు మరియొక అస్త్రముగా ఉపయోగింపనున్నారను నిర్ణయమునకు నేను రాకతప్పదు ఈ ఋణమునకు చెల్లుగా బ్రిటిషు సరుకులను, సర్వీసులను, అంగీకరింపుడు, లేకపోయిన యెడల ఋణము సంపూర్ణముగా నిరాకరింపబడును అవకాశము కలదు, అని చెప్పుటవల్ల భారతదేశము తన రాజకీయాశయముల సాధనకై ఉపయోగించుచుండిన ఏకైక కాస్త్రమును, అనగా బ్రిటిషుసరుకుల బాయికొటును యికముందు ఉపయోగించుశక్తి భారతదేశమునకు లేకుండ చేసెదరని స్పష్టమగుచున్నది.

ఎవరిలాభంకొరకు?

దళాలుగారి ప్లానులపై అగర్వాలాగారివిమర్శ

వార్ధా, సెప్టెంబరు 18: ఇండియా ప్రభుత్వపు ప్లానింగు సభ్యుడు సర్ అర్దిషరు దళాలుగారు ఇటీవల పత్రికా ప్రతినిధుల సభలో గావించిన ప్రసంగ గూర్చి ప్రెస్ పాలు యస్. యన్. అగర్వాలాగారు క్రింది అభిప్రాయాలు తెలిపిరి:-

సర్ అర్దిషరు దళాలుగారి రాజప్రతినిధి కార్యవర్గసభ్యులుగ నియమించి ప్రభుత్వంవారు బొంబాయిప్లానును నైతికంగ ఏర్పడిన ప్రతిష్టను నశింపజేసిరని నేను గాంధీజికి కొంతకాలంక్రితం చెప్పియుంటిని. ఇటీవల సర్ దళాలుగారు ప్రకటించిన అభిప్రాయాలు నా సందేహాలను నృవపరచినవి.

యుద్ధానంతరం బ్రిటిషువారు తమ ఎగుమతి వ్యాపారాన్ని అన్ని విధముల వృద్ధిచేసి కొనసుకల్పించుకొనియున్నారను విషయం అందరికి తెలిసినదే. యుద్ధానంతరం బ్రిటను వ్యాపారము విషయమై సర్ స్టాఫర్డు క్రిప్సుగారి వంటి సోషియలిస్టులుహామీ ఆదుర్దా ప్రకటించుచున్నారు బ్రిటను ఎగుమతి వ్యాపారం వృద్ధియగుటపై భారతదేశమే ముఖ్యమును వ్యాపారార్థులమని పరిచిడ్డకూడ తెలిసియున్నది. కావునే భారతదేశంపై బ్రిటను ఆధిపత్యం నిరంతరాయంగ నిలవియుండవలెనని బ్రిటను తాపత్రయపడుచున్నది. కాంగ్రెసుకు ముస్లిం సమితికి ఐక్యత కుదురు సూచనలు కనుపడకనే ఒకవైపున సంస్థానాధిపతులను మరొకవైపున నిమ్నజాతులను అధికారపగ్గాలు చెచ్చగొట్టుచున్నవి. యుద్ధానంతరం భారతదేశపు అభివృద్ధికై ఢిల్లీలో తయారుచేయబడుచున్న ప్లానులన్నియు బ్రిటను లాభము నుద్దేశించి తయారుచేయబడుచున్నవనియు భారతదేశపు క్షేమలాభముల ప్రమేయము లేదనియు ప్రభుత్వమువారు అవలంబించుచున్న వైఖరివల్ల స్పష్టమగుచున్నది. భవిష్యత్తున బ్రిటను సుభిక్షంగ యుండవలయుననిన భారతదేశపు ఆర్థిక సంపదను బ్రిటను లాభమునకై వినియోగింపక తప్పదు. ఆ పరిస్థితులలో భారతదేశపు క్షేమలాభములను దృష్టియందుంచుకొని ప్లానులను సర్ దళాలుగారు తయారు చేయుటకు బ్రిటను ఎన్నటికిని సమ్మతింపదు. అంతర్జాతీయ ఆర్థిక మహాసభలో ఎ. డి. ప్రముఖుగాకి కలిగిన అనుభవాలు ఇట్టి పిచ్చిభ్రమలను పూర్తిగ తొలగింపగలవు.

యుద్ధమునుండి తిరిగివచ్చు సైనికులకు ప్రత్యేకంగ స్థానములు తయారుచేయబడుచున్నట్లు ప్రకటింపబడినది. కానున్న ఉపద్రవములకిది సూచకముగనున్నది. సంవత్సరమునకు 8 కోట్ల రూపాయలు వ్యయపరచి యుద్ధమునుండి తిరిగివచ్చిన సైనికులను గ్రామపెద్దలుగచేయ ప్రభుత్వము వారు తలచుచున్నారు. గ్రామాలలో దేశభక్తి జాతీయత తలఎత్తకుండుటకై ప్రభుత్వవారు ఈ ప్లానులు వేయుచున్నారని నేను నిస్సందేహంగ చెప్పగలను.

పెట్టుబడితత్వం అంతచెడ్డది కాదనియు, కొంతవరకు సోషియలిస్టు పద్ధతులను అనుసరింపవలసి యుండుననియు సర్ అర్దిషరుగారు చెప్పిరి. ఈ విధంగ సరిపడని సంగతులను సరిపుచ్చుప్రయత్నం నిష్ప్రయోజన మను కార్యమునకు ప్రధాన పక్షములు ప్రభుత్వపు కంట్రోలునకు లోబడక స్వతంత్రులు లేక సంస్థల అధీనమునందే యుండవలయుననుట సర్ దళాలుగారి ఉద్దేశమా? యిదే వారి ఉద్దేశమైన బొంబాయిలోని ధనికులు బ్రిటనులోనున్న ధనికులతో చేతులుకలిపి కేవలం స్వలాభానికై బొంబాయిప్లాను తయారు చేసిరని చెప్పవలసియుండును. యుద్ధానంతరం బ్రిటను వ్యాపారం వృద్ధిచేయుటకు సంరక్షించుటకుగాను తయారుచేయబడుచున్న ప్లానులతో సర్ దళాలుగారు ఈ విధంగ ప్రత్యక్షసంబంధం కలుగజేసికొనుటవల్ల పైన నేను తెలిపిన సందేహానికి మరింత ఆధారం యేర్పడుచున్నది. (యు. ప్రె.)

ఆకెన్‌లో యుద్ధం

1 వ పేజీ తరువాయి

దాటి జనరల్ సాటన్ సేనలు పురోగమిస్తున్నవి.

స్టోల్‌బర్గ్‌కు తూర్పుగా తీవ్రప్రతిఘటనను ఎదుర్కొంటూ మిత్రసేనలు స్వల్పంగా పురోగమించినవి. ఉత్తరదిశన మాస్ట్రిక్టుకు తూర్పుగా కూడా అమెరికన్ సేనలు జర్మనీసరిహద్దుకు సమీపిస్తున్నవి.

బెల్జియంలో....

బ్రిటిష్ సేనలు ఎస్కాట్ కాల్వపై మరొక బ్రిడ్జిహెడ్‌ను ఏర్పాటుచేసుకున్నవనీ, కాల్వలకు ఉత్తరంగా జర్మను ప్రతిఘటన తగ్గిపోతున్నదనీ అధికారప్రకటన.

ఛానెల్ రేవులు

బోలాన్ పై కెనడియన్ సేనలు బ్రహ్మాండంగా విజృంభించి నగరంలో ప్రవేశించినవి. వీధులలో బాహాబాహీ యుద్ధం సాగుతున్నది బోలాన్‌కు తూర

బ్రిటానియా డైమండ్ కంపెనీ

మెయిన్ బజారు,
తిరుచునాపల్లి.

మంచి సమర్థులైనవారి సూపర్‌విజనింగ్ క్రింద నడపబడుచున్నది.
టోకువ్యాపారస్థులకు భారాళమైన డిస్కౌంటు యివ్వబడును.
కోరినవారికి క్యాటలాగు ఉచితము

BRITANIA DIAMOND Co, TRICHY.

క్రిమి మొదలైన బహిష్టువల్ల బాధపడే యువతి

"ఆక్టిమన్" బిళ్లలు
తప్పక వాడవలెను.
ఏకారణమువల్ల బహిష్టు నిలిచిపోయినను, 24 గంటలలో తగు ఔషధం చక్కబరచును. "ఆక్టిమన్" బిళ్లలు గత 30 ఏండ్ల అనుభవంగల డాక్టర్లందరిచే వాడబడుచున్నవి.
రోజు: తలిశిల్లలు గర్భధారణకాలములోనూ, గూడదు. వారిచే గర్భస్రావముకావచ్చును. ఒకసీసా వెలను. (ఇంగ్లండులో తయారైనది) ఖరీదు పూర్తిమోతాదు రు 7-8-0. వి. పి. ఇచ్చు వేరు.
ఆక్టిమన్ - పౌర్టి: అతి పరిశమైన కేసులలో బాగా గుణమిచ్చును. వెల రు. 10-8-0 పోస్టేజి ప్యాకింగు వేరు.
ఆక్టిమన్ పోర్టిఖాంపౌండు: ఏమందులకుగాని, ఏ చికిత్సలకుగాని లొంగని మొండిజబ్బులకు దీనిని వాడవలెను. ఎక్‌స్ట్రాస్ట్రాంగ్ వాడవలెను ఖరీదు రు 15 లు. (పోస్టు ప్యాకింగు వేరు). కాయలు ఇంగ్లీషులోనే వ్రాయాలి.

స్త్రీలకు గొప్ప సహాయకారి
ఆక్టిమన్
వెరోనా ట్రేడింగ్ కంపెనీ,
Davar House. Opp. Kitab Mahal
199, Hornby Road BOMBAY I.

అగ్ని, మోటారుకారు భీమాకు

యునైటెడ్ ఇండియా

ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు,
ఎస్ప్లనేడ్,
మద్రాసు.

టెలిఫోన్ : 4241
Grams : "UNIGEN"
పోస్టుబాక్సు : 1207.

బాంబే
మ్యూచుయల్
లైఫ్ అష్యూరెన్సు
సొసైటీ, లిమిటెడ్.
(స్థాపితము 1871)

భారతదేశమున ఆనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.

గత 71 సం॥ నుండి భారతదేశమునకు సేవ చేయుచున్నది.

THE BOMBAY
MUTUAL LIFE
ASSURANCE SOCIETY,
Ltd.

హెడ్ ఆఫీసు:
బాంబే మ్యూచుయల్ బిల్డింగు,
ఫోర్టు, బొంబాయి.

సరసమైన షరతులపై
ఏజంట్లు కావలెను.

ఈదినువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:
యస్.ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్
సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
సేలం.

ఇండియాలో ఒక్కరికీ ఫాసిజం అంటే పరిపడదు. ఇండియాకు స్వాతంత్ర్యం కావాలిగాని జపానువారి నియంతృత్వంవంటిది అక్కరలేదు. జపానులో మిలిటరీవారి నియంతృత్వం ఒకటి, పెద్ద వ్యాపారస్థుల నియంతృత్వం ఒకటి కూడ ఉన్నవి. అక్కడ ఈ నియంతలే రాజ్యము. అటువంటి వారు మనకు స్వాతంత్ర్యం ఇస్తామనడమేమిటి? అసత్యము, నవ్వుతాలు. మనకు జపానునుండి ఎట్టి సహాయము అక్కరలేదు.

విజయముద్వారా స్వాతంత్ర్యము

AAA 1013.TG

నూలు రేషనింగ్ ప్రారంభోత్సవం

శ్రీమతి భారతీదేవి అధ్యక్షతన

నిడుదవోలు, సెప్టెంబరు 17: పొన్నూరు తాలూకా నూలురేషనింగు ప్రారంభోత్సవ మహాజనసభ శ్రీమతి భారతీదేవి రంగాగారి అధ్యక్షతక్రింద ప్రభాత్ టాకీసు హాలులో చేసేత పారిశ్రామికుల సంఘము వారి యాజమాన్యమున జరుపబడెను.

శ్రీ పి. సుబ్బయ్యపంతులు గుంటూరు జిల్లా టెక్స్‌టైయిల్ కంట్రోలు ఆఫీసరు గారు నూలురేషనింగు ప్రారంభోత్సవము జరుపుచూ రేషనుకార్డులు పారిశ్రామికులకు పంచియిచ్చిరి. అధ్యక్ష ప్రారంభకులకు పుష్పమాలలు వేసి స్వాగతపత్రములు సమర్పించిరి. శ్రీ అకురాతి రంగనాయకులు, అకురాతి లక్ష్మయ్య, జి. శేషయ్య, కొసరాజు అమ్మయ్య, ప్రగడ కోటయ్య గార్లు యీ నూతన ప్రణాళిక ననుసరించి నూలు ప్రతిచేసేత పారిశ్రామికునకు అందునని యియు రేషనింగు నూలు కర్తలకు మాస్టరు వీవర్సకు పారిశ్రామికులకు సమానత్వము చేకూర్చినది. ఎంత సమానత్వము గలిగినా పారిశ్రామికులు వారి స్వాతంత్ర్యము గోలుపోక వారి సంఘములను బలపర్చుకొనుచూ ముందు పరిస్థితులు ఎదుర్కొనుటకు వారి స్థానము పొందుటకు ప్రయత్నములు చేయవలయునని చెప్పిరి.

పారిశ్రామికులంతా వారి సంఘములో జేరి సంఘమును బలపరుచుకొనవలయునని యియు పెట్టుబడిదార్లకు లొంగక పారిశ్రామికుల సంఘమైన వీరగ్న సహకార చేతసంఘములలో జేరి పరిచేసుకొని సహకార సంఘ వృద్ధికి తోడ్పడవలయునని అధ్యక్షులు చెప్పిరి. స్వ. వి.

మైసూరులో ఆర్యవైశ్యసభలు

మైసూరు, సెప్టెంబర్ 15: శ్రీ టీ కా వెంకటాచల గుప్తగారిట్లు వ్రాస్తున్నారు: ఈనెల 28, 29 తేదీలలో మైసూరులో ఆర్యవైశ్య కవిపండిత పురోహిత పత్రికాధిపతుల సభల సమ్మేళనము జరుగును. నాళం అమృతకుమారి భరతనాట్యం, సామి రంగనాథం శ్రేష్ఠి జలతరంగం, రమణయ్య గారి సంగీతం సభా సందర్భమున ఏర్పాటవుతున్నవి.

తిరుమలకు కొత్త సత్రము

తిరుపతి, సెప్టెంబరు 16: కోయంబత్తూరు, స్పిన్నింగ్ మిల్స్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వి. గోపాల్ నాయుడు తిరుమలలో ఒక కొత్తకట్టడము కట్టుటకు అప్లికేషను వేసిరి. ఈ సత్రము కట్టుటకు రూ. 80,000 ఖర్చుచేయుటకు తీర్మానించియున్నారు. ఈ సత్రములో ఒకే సమయమున 15 కుటుంబములు బసచేయవచ్చును. ఇదికాక హోటల్, అంగళ్లు మొదలగువాటికికూడ యేర్పాట్లు చేయబడియున్నవి. (స్వ. వి.)

ఎలమంచిలిలో మిలిటరీలారీ ట్రయివర్ అరెస్టు

ఎలమంచిలి, సెప్టెంబరు 16: తే 14 దీని, కాకినాడ నె 4 రు వర్కున్ ట్రాన్స్పోర్టు R. I. A. S. C. మిలిటరీ లారీ వారికిన్నీ, అనకాపల్లి, పాయకరావుపేట గుడ్‌లక్ బస్సువారికిన్నీ సదరు మిలిటరీ లారీలో ప్యాసింజర్సను ఎక్కించుకొని పోవుచున్నారనే విషయమై తగవు రాగా, దీని విషయమై గుడ్‌లక్ బస్సువారు ఎలమంచిలి పోలీసుస్టేషనుకురిపోర్టు యిచ్చగా, పోలీసు సబ్ యిన్స్పెక్టరు శ్రీ బి. ఎస్. వర్మగారు, మరి నల్గురు జవానులు సదరు మిలిటరీలారీ తిరుగుచుండకై రాత్రి అంతయు వేచియుండి, నిన్నటిదినము సదరు లారీ వాయువేగమున తప్పుచుండ బస్సును ఆపించి సదరు లారీడ్రయివరను పోలీసువారు అరెస్టు చేసిరి.

కీ॥శే॥ రావుల సీతారామయ్య పంతులుగారు

చీరాల, సెప్టెంబరు 15: చీరాల వాస్తవ్యులు శ్రీయుత రావుల సీతారామయ్య పంతులుగారు గతరాత్రి ఈ పురిలో వారి స్వగృహమున దివంగతులైనరని తెలుపుటకు చాలా చింతిల్లుచున్నాను. 'ఆంధ్రరత్న' నాయకత్వమున మ్యునిసిపల్ ఆందోళనలో సీతారామయ్యగారు విశేషముగ పాటుబడిరి. శాసనోల్లంఘన కాలములో వీరు పోలీసువారి తుపాకి బెనెట్ దెబ్బలకు గురైనారు. వీరు చాలాకాలమునుండి అస్వస్థతగానుండి భగవద్ధ్యానము చేయుచూ తెలివితోనే అనువులను బాసిరి. వీరి వియోగ దుఃఖమును అనుభవించుటకు వీరి భార్య, యిద్దరు కుమార్తెలు, అనేకమంది బంధు మిత్రులు గలరు. (స్వ. వి.)

సెనెట్ ఎన్నికలు

గుంటూరు, సెప్టెంబరు 15: అనంతపూరు జిల్లా స్థానిక సంస్థల పక్షమున సెనెటుకు జిల్లా బోర్డు ప్రెసిడెంటు శ్రీ పి. లక్ష్మయ్య, అనంతపురం పురపాలక సంఘాధ్యక్షులు, జనాబ్ రహీం తుల్లా సాహెబు బహదూర్ గారలు ఎన్నుకొనబడిరని అంధ్రవిశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ గారు తెలియజేస్తున్నారు.

50 వేల బస్తాల వేర్శెనగ పిండి

వెంటనే కావలెను

తెనాలి తా. రైతుల కోర్కె

తెనాలి, సెప్టెంబరు 19: శ్రీ అంచే జగన్నాథరావు (రం. జి. రైతుసంఘ (జిల్లా రైతు) కార్యదర్శి) గట్లు వ్రాస్తున్నారు. తెనాలికి గత సంవత్సరాలలో సుమారు 3 లక్షల బస్తాల వేరుశెనగపిండి దిగుమతి అవుతూవుండేది. కాని యీ సంవత్సరము యింతవరకు సుమారు 1½ లక్షలు మాత్రమే దిగుమతి అయినది. వ్యాపారులు వేరుశెనగపిండి వ్యాపారము మానివేసినారు. అగ్రికల్చరల్ డిపార్టుమెంటువారు సప్లయిచేయలేకపోవుచున్నారు. రైతులు సుమారు మూడుమూరోజులనుండి వేలవేలుగా చల్లిమూటలతో తెనాలి డిమాన్‌స్ట్రేటరుగారి ఆఫీసులో పడిపుంటున్నారు. చేతిలో పిండివేసుకొను తరుణము మించిపోవుచున్నందున రైతులు చాల ఆందోళన పడుచున్నారు. తక్షణమే అగ్రికల్చరల్ డిపార్టుమెంటువారు తెనాలికి సుమారు 50 వేల బస్తాలైనను కనీసము వేరుశెనగ పిండి సప్లయి చేయనిచో తెనాలితాలూకా రైతులు చాల నష్టపడెదరు.

వడ్లరవాణా నిషేధం

గుంటూరుకి లెట్టరు ఉత్తర్వు

చీరాల, సెప్టెంబరు 15: గుంటూరుజిల్లాలో మాగాణి తాలూకాలలోని ధాన్యము (వడ్లు) ఒకగ్రామమునుండి మరియొక గ్రామమునకు తహసీల్‌దారుగారి పరిమిట్ ఉత్తరువులేనిదే రవాణా జరుగకూడదని నిషేధించుచు గుంటూరు జిల్లాకలెక్టరుగారు తిరిగి నిషేధపు టుత్తరువును సాదరుచేసినట్లు తెలియుచున్నది. పై ఉత్తరువు నకలు ఈ వూరి డెప్యూటీ తహసీల్‌దారు వారి ఆఫీసుకు మొన్నవచ్చినట్లు తెలియుచున్నది. ఈ కొత్త ఉత్తరువు ప్రకారం ప్రతివారికి మనిషి 1 కి సం॥ 1 కి 6 బస్తాల లెక్కను వడ్లబస్తాలు తెచ్చి స్వంత ఉపయోగమునకు ఉంచుకొనుటకు పరిమిట్ యిచ్చెదరని తెలియుచున్నది. (స్వ. వి.)

భీమవరంలో పుల్లల అడ్డీలు మూసివేస్తారా?

(స్వకీయవిలేఖరి)

భీమవరం. సెప్టెంబరు 19: ఇటీవల ప్రజలు పుల్లలకు ఇబ్బందిపడ నవసరంలేకుండా లభ్యమవుతూ ఉన్నాయి. కంట్రోలు ధరలకే ప్రజలు పుల్లలను చేబట్టుకూ వచ్చారు కాని ప్రస్తుతం అడ్డీలలో సమృద్ధిగా సరుకు లేదు. పుల్లలఅడ్డీల యజమానులు ఇకముందు పుల్లల పర్తకం మానివేసి తలంపులో ఉన్నట్లు తెలుస్తూవుంది. దీనికి కారణం యేమని తెలుస్తూ ఊదరు? కంట్రోలుధరకు పుల్లలు విక్రయించుటకు వీలైనరేటుకు తమ కొనుగోలు చోట్ల చిక్కుటలేదనియూ, తాముకోరేటుతో ఇచ్చుటకు కంట్రోలురేటుకు అమ్మి పక్షమున తమకు నష్టము రాగలదనియూ, ఈ పరిస్థితులలో తమ అడ్డీలు మూసివేయక గత్యంతరములేదనియూ, అంటూ ఉన్నట్లు తెలుస్తూ వుంది.

ఆంధ్ర సెనేట్ సభ్యుల ఎన్నికలలో గెలుపొందిన డా॥ మల్లవరపు కృష్ణారావుగారి గౌరవార్థము విస్సాకోడేరు గ్రామంలోని సుహృత్పరిషత్తువారు తేనీటివిందు, శ్రీ తల్లూరయ్య శివశంకరశాస్త్రిగారి అధ్యక్షతను సన్మానము చేసినారు.

హరిజన సేవాసంఘం

చెన్నపట్నం, సెప్టెంబరు 18: శ్రీ బి. వి. మూర్తి గౌరవకార్యదర్శి, ఆంధ్రహరిజన సేవాసంఘం, 2/40 పేరీస్ హైరోడ్, పెరియమెట్టు, మద్రాసు, ఇలా వ్రాస్తున్నారు: హరిజన సేవాసంఘం నియమావళి 11 ననుసరించి ఆంధ్రరాష్ట్ర హరిజనసేవా సంఘాధ్యక్షులు ప్రొఫసర్ డి. జి. ఎస్. శర్మగారు యీ క్రిందివారిని మూడు సంవత్సరములవరకు రాష్ట్రసంఘాధ్యక్షులుగా నియామకం చేశారు.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ వి. గోవిందరాజాచారి, శ్రీ ఆర్. సూర్యనారాయణరావు, శ్రీ ప్రత్తిపాటి సత్యనారాయణరావు, శ్రీ పురం ప్రకాశరావు, యస్. శ్రీశంభుప్రసాద్, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు, శ్రీ ఉప్పటూరి పున్నారావు, శ్రీ వేముల హూర్మయ్య, శ్రీ పి. పుల్లన్న, శ్రీ కట్టూరి సుబ్బారావు, శ్రీమతి కె. రామసుబ్బమ్మ, శ్రీ పైడా వెంకటనారాయణ, శ్రీ పి. తిమ్మయ్య, శ్రీ టి. దియ్యోర్ కాపగారలు.

శ్రీ శరణు రామస్వామిచౌదరి

తెనాలి, సెప్టెంబరు 17: శ్రీ శరణు రామస్వామిచౌదరిగారి పైరోలు ఈ నెలాఖరు వరకు పొడిగింపబడినది.

గన్నవరం ఆక్విడక్ట్ మరమ్మత్ పనులు

రాజోలు రైతుసభ సూచన

రాజోలు, సెప్టెంబరు 17: గోదావరి వరదలవల్ల బాధపడిన రైతుప్రతినిధులిటీవల రాజోలులో సమావేశమై ఈక్రింది తీర్మానములు గావించిరి:

ఈ ఆక్విడక్టు పునర్నిర్మాణప్రణాళికలో సదరు ఆక్విడక్టు మీదనుండి మోటార్లు, బండ్లు వగైరాలు నడచుటకు వనికి వచ్చు రోడ్డుకూడా వేయించి యీనగరం ఖండమును యితరఖండముతో కలిపి తద్వారా ప్రయాణసౌకర్యముల నభివృద్ధిపరచుటకు ఉచితమగు ఏర్పాట్లనుగురించి తగు యోచనలు సలుపవలసిందిగా యీ సభవారు కోరుచున్నారు.

"అక్విడక్టు పునరుద్ధరణ రైతుసహాయ సంఘము" అను పేర ఒక కార్యకర్తలను ఎన్నుకొనడమైనది.

కర్నూలులో రబ్బరు తోట

కర్నూలు: ఇక్కడికి 28 మైళ్ల దూరములోనున్న బన్నూరుగ్రామమునకు సమీపమున ప్రభుత్వమువారి రబ్బరుతోటను జిల్లా కలెక్టరు శ్రీ యం. సేషగిరిరావు తెలిచిరి. అనంతరం జరిగిన బహిరంగసభలో టి. వి. రెడ్డిగారు అందరిని ఆహ్వానించుచు రబ్బరుచెట్లనుండి రబ్బరుపాలను తీసి కిటు పిమ్మట దానిని రబ్బరు చేయు పద్ధతి లాభము లేదనియు, చెట్టు కాపును కోసిపిమ్మట వచ్చు పాలను ఆల్పె వదలి వేసినయెడల మరుసటిరోజు అది గడ్డకట్టుననియు వాటి నంతటిని సేకరించిన పౌరు రూ 4-0-0 వంతున వెలయగుచున్నదనియు, యాగ్రారంతిరం యిది ఒక కుటీరపరిశ్రమగా నుండిపోగలదని చెప్పిరి.

కాసుల తిమ్మయ్య అను వైష్ణవుడు తనకుమారుడు మారుతి గాంధియొక్క జన్మదినసందర్భమున కర్నూలు చేలోద్ధారక నాగేశ్వరాలయ హరిజన హాస్టలుకు రూ 116/- విరాళము యిచ్చిరి.

కీ॥శే॥ దండునారాయణ రాజుగారు

శ్రీ కాళేశ్వరావ్‌గారి ప్రకటన

నాకు ప్రియతమ మిత్రులైన శ్రీ దండు నారాయణరాజుగారి మరణవార్త గొప్ప పిడుగువలె హృదయభేదనమును గావించినది. ఆయన మరణమువలన ఆంధ్రదేశమొక గొప్పనాయకుని గోల్పోయినది. మహాత్మాగాంధిగారి పిలుపు వినగనే 1920 వ సంవత్సరమున తన అభివృద్ధినొందుచున్న లీడరీవృత్తిని త్యజించి తదాది ఆమరణాంతము మాతృదేశసేవలోని మమ్మడయ్యెను. స్వతంత్రపోరాటములో పెక్కుసార్లు కారాగృహమున కేగెను. అఖండ త్యాగములను గావించెను. తుదకు కారాగృహముననే తన అసువులను బాసెను. శాసనసభ్యుడుగను, జిల్లాబోర్డు అధ్యక్షుడుగను, రయితునాయకుడుగను, ఆర్థిక విచారణ సంఘసభ్యుడుగను, పంచాయితీ సంఘ కార్యదర్శిగను, హిందీ ఖద్దరు అస్పృశ్యతా నివారణ మొదలగు నిర్మాణ కార్యక్రమ దీక్షాపరుడుగను పెక్కు విధముల నిరంతర ప్రజాసేవ చేసెను. అత్యంత సుగుణసంపన్నుడు, నిరాడంబరజీవి, పరమసాధువు, నిష్కళంక దేశాభిమాని, పేర్కొనగన్న కాంగ్రెసు నాయకుడు. ఆయన గొప్ప జీవితము భావితరములవారికి ఆదర్శప్రాయముగ నుండగలదు. వారి కుటుంబముతో నా హృదయ పూర్వకమైన సానుభూతిని తెలుపుచున్నాను.

లేబూరి సుబ్బరామరెడ్డిగారు

నెల్లూరు, సెప్టెంబరు 17: శ్రీ లేబూరి సుబ్బరామరెడ్డి యం. యల్. సి. గారిటు ప్రకటిస్తున్నారు: సర్దారు దండు నారాయణరాజుగారు తిరుచునాపల్లి జైలులో చనిపోయినవార్త వినగానే ఆంధ్రదేశము ఒక ఉత్తమనాయకుడిని గోల్పోయినదని విచారమును తెలుపుచున్నాను. ఆయన దేశసేవ, నిరాడంబర జీవితము, సత్ప్రవర్తన, త్యాగము, పట్టుదల, శాంతి మొదలగు సద్గుణసంపత్తి వారియందు మూర్తీభవించియుండెను. వారి కుటుంబమునకు నా సానుభూతిని తెలుపుచున్నాను.

ఎల్. ఐ. ఎం. స్కూలు తెరవాలి

బందరు, సెప్టెంబరు 16: డా॥ జి. కృష్ణమూర్తిగారి అధ్యక్షతను నిన్న సాయంకాలం ఎల్. ఐ. ఎం. ల సభ జరుపబడి ప్రభుత్వవారిని నిరసించుచూ దేశీయ వైద్యపాఠశాలను తెరవవలెననీ, ఒక విచారణ సంఘమును నియమించవలెననీ తీర్మానించారు.

శ్రీ జంధ్యాల వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను గొడవర్రు గ్రామకాపురసుం 14 వ తేదీన సమావేశమై నిర్మిపబడుగా ఎల్. ఐ. ఎం స్కూలును తెరవాలనీ, పరీక్షలను వాయిదా వేయాలనీ, విద్యార్థులపై ప్రభుత్వంవారు తీసుకున్న శిక్షను చక్కదిద్దవలెననీ తీర్మానించారు.

దేశీయ వైద్యము ఎవ ప్రభుత్వమున కింత తిరస్కారము తగదనీ, పాఠశాలను తెరచి క్రమమైన బోధన మేర్పరుపవలెననీ ఆంధ్ర వైద్యసమ్మేళనాధ్యక్షులు శ్రీ వే. తి. రామానుజస్వామిగారు వ్రాస్తున్నారు.

కోతులకు, గాయములకు, బొబ్బలకు, మూలవ్యాధికి, కీళ్లవాతమునకు
సెల్ వెల్సు
రోహిణ్ సోల్సు వాడుడు.
దంతవ్యాధులకు, చిగుళ్లకుండి రక్తం కారుటకు, సెల్వెల్సు టూత్ పౌడర్ వాడుడు.
సెల్వెల్సు, మైసూరు.

"స్టార్ రంగూన్ డైమండ్లు"
ఇతర డైమండ్లకంటె మేలైనవి.
ఏ. సుబ్బరాయులుచెట్టి,
షరాఫ్ మర్చంట్,
బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.
షరాపు లందరివద్ద దొరకును.

వేజీలు 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0

భరతఖండ మంతయు సంచరించి, అనేక తీర్థక్షేత్రములు భక్తులను యోగులను సేవించి విజ్ఞానమార్జించినట్టిన్నీ, ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, బంగాళీభాషలలో మహాపండితులైనట్టిన్నీ శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారిది రచించినారు. దళసరికాగితాలు. కాలికోబైండు. రు. 6-0-0 ముందే పంపి రైలుస్టేషన్ పేరు తెలుపువారికి ఖర్చులు మేమే భరించి పుస్తకం పంపెదము. సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి, అని వ్రాసేది.

Phone : 5078. Tele : "Strainers".



సోలర్, స్టాండర్డు
అండర్ సర్ టైపు
ఆయిల్ ఎక్స్‌పెల్లర్లను
మేము తయారుచేయుదుము.
రకములో శ్రేష్ఠమైనవి. ఖరీదులో చౌక.
ప్రతి రకము యెక్స్‌పెల్లరుయొక్క విడిభాగములు గూడ దొరకును.
THE PUNJAB OIL EXPELLER CO.,
Brandreth Road, Lahore.



సౌగసైన కురులకు అరవిందముల వాసనగల
కొబ్బరి నూనె
వాడినపుడు వాటి లావణ్యము తెలియును
ఈ నూనె జాగ్రత్తగా పరిశుద్ధమైన దినుసులతో తయారుచేయబడినది. కురుళ్లకు బలాన్ని కలుగజేసి, కురులను నిగనిగలాడునట్లు జేయును.
BENGAL CHEMICAL, CALCUTTA - BOMBAY.
ఏజెంట్లు: ఎన్. దేశాయిగౌండర్ అండ్ కో, 41, బందరువీధి, మద్రాసు.



ఉల్లాసముతో నుండుటకు రహస్యమార్గము
ఏమానవునికైతే తనకు, తన కుటుంబమునకు ఏమి సంభవించినప్పటికీ తగినంత ద్రవ్యపుపెట్టుబడి, భద్రతయుండిన, ఇప్పటి క్లిష్టపరిస్థితులలో తనకు దినమూ కావలసిన సామానులు దొరకుట దుర్లభమైనప్పటికికూడా ఉల్లాసముతో నుండగలడు. ఒక్క లైఫ్ ఇన్సూరెన్సు పాలిసీ మాత్రమే ఆర్థిక స్వాతంత్ర్యపు గ్యారంటి ఇవ్వగలదు.
మీ ఇష్టప్రకారము మీకు అనుకూలమైన పాలిసీని 'రూబీ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ'లో తీయవచ్చును. మీకు దగ్గరగానున్న ఏజంటు మీకు సంతోషముతో సలహా ఇవ్వగలడు.
రూబీజనరల్ ఇన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.
జీవిత, అగ్ని, నావిక, అపాయకర భీమాలను నిర్వహింతురు.
చైర్మన్: బి. ఎం. బిర్లాగారు.
హెడ్ ఆఫీసు:—8, రాయల్ యెక్సేంజి ప్లేస్, కలకత్తా.
మద్రాసు ఆఫీసు:—337, రంగబెట్టివీధి, జార్జిటౌన్.
ఆంధ్ర సబ్ ఆఫీసు:—కాళేశ్వరరావుమార్కెటు, విజయవాడ.

Want Blossom-White Teeth?

Use DENTOXYL Tooth Paste. It whitens the teeth, strengthens the gums, refreshes the mouth and sweetens the breath.

DENTOXYL TOOTH PASTE

SOLD AT ALL CHEMISTS.

THE DENTOXYL CO., Sadar, KARACHI.

పో. బా. 3116 యునైటెడ్ ఏజన్సీస్ బెజవాడ, బొంబాయి. (ఆంధ్రదివ్రిష్టు)

ట్యూబు 1-కి రు 1/-వంతున అన్నిస్టోర్లలో దొరకును.

ఇపుడు నీవు యౌవనంలో వున్నావు. సంతోషంగా కాలంగడుపుతున్నావు. జీవితం ఆనందమయంగావున్నది.

అయితే 25 సంవత్సరముల తరువాత జీవితం యెట్లా వుంటుందో దాని సంగతి గురించి ఆలోచించావా?

నిరంతర కార్యవ్యాపృతితో చాలభాగం నీ జీవితం గడిచిన తరువాత ప్రశాంతంగా, జీవిత శేషం గడపాలని నీకు కోరికగా వుండవచ్చు. దీనితో సంప్రదిస్తే యీ సుఖానుభవము నిజంగా జరుగుతుంది.

వేషవల్

ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

అగ్ని, ప్రమాదము, మోటార్, నౌక, తదితర సాధారణ భీమాలు

నేషనల్ ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ. లిమిటెడ్,
7, కౌన్సిల్ హౌస్ స్ట్రీట్, కలకత్తా.
మద్రాసు బ్రాంచి:—నేషనల్ ఇన్సూరెన్సు బిల్డింగు, 362, బైనాబజార్ రోడ్ ఎస్ప్లనేడ్.
సబ్ ఆఫీసులు:—బెంగుళూరు - మదురై.

కమిస్టులందరివద్దన దొరుకును.
ఆంధ్రదేశమునకు యేజంట్లు:
సీతారామాంజనేయ జనరల్ యేజన్సీస్, బెజవాడ.

గర్భముతో నున్నప్పుడు సహాయము

చాలామంది గర్భిణీ స్త్రీలు, వికారము వాంతులు మొదలైన బాధలతోనూ, ఆకలి తగ్గుట, విరేచనబద్ధకము, పసరు, పండ్లు పుచ్చుట అను అనేక బాధలు పడుదురు. వీటి కన్నింటికి కారణము గర్భములోని బిడ్డ యొక్క అవసరములను బట్టి తల్లియొక్క శరీరములో కలుగు మార్పులే!

ఈ బాధల కన్నింటికిని ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా (Phillip's milk of Magnesia) వాడవలసినదని డాక్టర్లు గట్టిగా సిఫారసు చేయుచున్నారు. ఈమందు కడుపులోకూడుకొని వికారములను కలిగించుచున్న అమ్లమును(Acid)కడుపులోఅపాయకరమైన వాయువును (Gas) కలుగనీయకుండా అన్నివికారములను కట్టించివేయును.

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా పేగులను మెల్లగా కదిపి సరియైన స్థితిలో పెట్టి బాధ లేకుండా విరేచనములను కలిగించు మంచిమందు. జీర్ణకోశమును చక్కబరచి శరీరస్థితిని బాగుపరచగలదు. పండ్లు తోముకొనుటకు వుపయోగించినచో నోటిలోనుండు పండ్లను చెరుచుచున్న అమ్లమును తక్షణమే నివారించును. ఫిలిప్సు ఏవిధమైన అపాయము అలస్యము లేకుండా బిడ్డయొక్కయు తల్లియొక్కయు ఆరోగ్యమును కాపాడును.

అన్ని మందిదుకాణములలోను కిమిస్టులవద్దను 4 ఔన్సుల సీసాలలోను 12 ఔన్సుల సీసాలలోను దొరకగలదు. మంచి వాసనగల మాత్రలుకూడా దొరకును. ముల్యమును గర్భిణీ స్త్రీలకు యెక్కువ ఉపయోగము. నోటిలో వేసుకొనగానే కరిగిపోయి విశారములను కట్టించును. M-33 V



కలరు కుంకము

సరస్వతి:—లక్ష్మమ్మగారూ! ఎప్పుడు లేని శోభ నేడు మీమొహంలో కనిపిస్తున్నదే! ఏమిటమ్మా అది.

లక్ష్మమ్మ:—కొంపదీసి! ఏమంటారా! మొన్న మా యింటావున చెన్నపట్నం వెళ్లారుగదూ! అప్పుడు టి. గురుస్వామిశెట్టిగారిదగ్గిర కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అంతేకద! అదా!

సరస్వతి:—ఆ అడ్రసు నాకుగూడ చెప్పుమా కొప్పించుకుంటాను.

లక్ష్మమ్మ:—టి. గురుస్వామిశెట్టిగారు

144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

నాగరిక నగరములలో ప్రఖ్యాతి పొందినది పారిస్ నగరమే!

నవీన ఉత్పత్తి! పాటిలేని కాంతి!

అపరణములకు అందమునకు పట్టములో ప్రాముఖ్యమైనవి.

పౌడర్లు

పారిస్ పజ్రమే

మా "వనకావజ్రము" అను ఒక్కసారి పరీక్షించి చూడుడు: చేము పరలు తగ్గించినాము. నేడే మా పరల వ్యాపారాగుతై వ్రాయుడు. తయారుచేయువారు:

T.S తంగవేలుపిళ్లై & G.K.సుందరరాజన్

బిగ్ బజారువీధి : : తిరుచినాపల్లి.

100 సంవత్సరములు జగత్ప్రసిద్ధమైన

అసల్ షణ్ముఖం

TRADE MARK WORLD'S BEST

పట్టం పాడుము

(అరిదరి మెప్పు బడసినది)

పోని షణ్ముఖములను చూచి మోసపోకుడు నేడే మీకు కావలసినందుకు ప్రాయుడు

ఒరిజినల్ షణ్ముఖం పట్టణం పొడి

తపాలా నెం. 1, మద్రాసు

కస్తూరిబానిధి వసూళ్లు

బొబ్బిలిరాజాగారి కృషి

విశాఖజిల్లాలో

శ్రీ సాంబమూర్తిగారి సంచారం

బొబ్బిలి, సెప్టెంబరు 17: శ్రీ బులుసు సాంబమూర్తిగారు శ్రీ బొబ్బిలి రాజామున్నగువారితో కస్తూరిబాయినిధి వసూళ్లకై విశాఖజిల్లాలో సంచారము చేయుచున్నారు. మొన్న సాయంత్రం విజయనగరం సంగీత కళాశాలలో సభ జరిగెను. జిల్లా సంఘకార్యదర్శి శ్రీ కె. ఎస్. గుప్తాగారు స్వాగత మొసంగిరి. వారిగౌరవార్థము అల్పాహారవిందొసంగిరి. విందు ఆనంతరము శ్రీ బొబ్బిలి రాజాగారు మాతా కస్తూరిబాయి ఆదర్శగృహిణి అని ఆమె గుణగణస్తుతి చేయుచూ, దేశకల్యాణము నకు తోడ్పడు ఇట్టి పుణ్యమునకు పక్షవిభేదములు లేక భారతీయులందరూ, భారతశ్రేయమునకై ఒక్కటి వేదికపై పని చేయగలరని ప్రసంగము నకు నాటుట కిదియే తార్కాణమనియు, విద్య, ఆరోగ్యము మున్నగు ప్రధాన విషయములకు, ప్రభుత్వమునకే వదలక అనధికార సంస్థలు సూడా ఇందులకు ముందుమించుట స్తుతింపదగ్గ మనియు నుడివిరి. పదివేల రూపాయలకు ఒక్కగవ్వ విజయనగరం తక్కువ ఇవ్వరాదని సాంబమూర్తిగారు హెచ్చరించిరి.

బొబ్బిలి

ఆటనుంచి సాలూరు బహిరంగసభలో కస్తూరిబానిధికి రూ 1150 సమర్పించబడెను. 16 వ తేదీ ఉదయం శ్రీ సాంబమూర్తిగారు బొబ్బిలి రాజాగారు వెంటరాగా సంస్థానం హైస్కూలుకు వెళ్లి, ప్రతి విద్యార్థియు, విద్యార్థియూ ఇచ్చిన పైకమును తీసుకొనిరి. అనంతరం మాతా శిశు రక్షణాలయమును చూచిరి. సాయంత్రం 7 గంటలకు బొబ్బిలిలోనుండి బహిరంగసభ జరిగెను. ఎన్నటెటు దిరాను ఎం. వరదరాజులు నాయుడుగారు స్వాగత మొసంగిరి. బొబ్బిలి రాజాగారు వెనక యిచ్చిన చెక్కుగాక రూ 12500 లకు యింకొక చెక్కు నిచ్చిరి బొబ్బిలి పౌరుల తరపున రూ 12000/- సమర్పించబడెను. చిక్కవరంజమీందారుగారు రూ 3,000 యిచ్చిరి. సాంబమూర్తిగారు శ్రీ విశ్వనాథ రాజాగారి ఆశక్తి ప్రశంసిస్తూ, బొబ్బిలి పౌరులకు కృతజ్ఞత తెలిపిరి. శ్రీ బొబ్బిలి రాజాగారు మట్లాడుతూ శిథిలరక్షణాలయమువంటి సత్కార్యములకు 75 లక్షలేమి 75 కోట్లయినను చాలవని యు తెలిపిరి. హెడ్ మాస్టరు శ్రీ ఆర్. ఎస్. రామచంద్రరావుగారి అభినందనముతో సభ ముగిసెను.

శ్రీకాకుళం

సెప్టెంబరు 18: శ్రీ సాంబమూర్తిగారు శ్రీ బొబ్బిలిరాజా, శ్రీ పి. ఎల్. ఎస్. రాజుగారలతో పాలకొండనుంచి నిన్న సాయంత్రం ఇక్కడకు వచ్చి కస్తూరిబానిధికి రూ 4241 వసూలుచేసి రాత్రి బొబ్బిలి వెళ్లిరి.

శ్రీ సాంబమూర్తిగారు బొబ్బిలిరాజా, పి. ఎల్. నరసింహం. పుండీకొండా చార్లగార్లతో బలిజపేట (రూ 2500) పార్వతీపురం, (రూ 225) గ్రామములలో సభలు జరిపి నిధికి ఆయా గ్రామవాసు లిచ్చిన మొత్తములు స్వీకరించిరి.

బ్రిటను నుండి కొత్త వాయుటపా సర్వీసు

ఇండియా ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16: ఇండియా ప్రభుత్వమువారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు: 1944 సం॥ ఆగస్టు 24 వ తేదీ లగాయతు బ్రిటనునుండి నివిలియను ప్రజలకు ఒక క్రొత్త 'వాయుటపా' సర్వీసు ప్రారంభింపబడినది. ఒక్కొక్క ఉత్తరమునకు తపాలాఛార్జి 6 పెన్నీలుగానుండును. ఈ 'వాయులేఖలు' బహు తేలికయైన ప్రత్యేకఫారములమీద వ్రాయబడును. ఈ కొంతమునుచే వానిని బ్రిటనునుండి భారతదేశమువరకు వాయుమార్గమున పంపబడును.

భారతదేశమునుండి వాయుమార్గమున ఉత్తరములు పంపు సర్వీసును ప్రారంభించు మర్యాను ఇండియా ప్రభుత్వమువారు శీఘ్రగా విచారించుచున్నారు. సాధ్యమైనంతత్వరలో యిట్టిసర్వీసును ప్రారంభించుట కవసరమగు యేర్పాటులు జరుగుచున్నవి. వాయుటపా ఫారములను ముద్రించుటకు కొంతకాలము పట్టును. భారతదేశమునుండి వాయుటపా స్వీసు ప్రారంభము కాబోవు సమయమున మరి యొక ప్రకటన గావింపబడును. (అ ప్రె)

పశ్చిమాయిగారి ఆనారోగ్యం

మద్రాసు ఆంధ్రజిల్లా కాంగ్రెసు సంఘం కార్యదర్శి ప్రస్తుతం తంజావూరు జైలులో నిర్బంధమునందున్న ఆర్. ఆర్. దళవాయిగారికి ముక్కులో కురుపు లేచినదనియు, శస్త్రచికిత్సకై మద్రాసు జైనరలు హాస్పిటలుకు తీసికొనిరాబడిరనియు ప్రకటింపబడినది.

వేలకువేల అమెరికన్ ప్రాణాలు నిలవాలంటే

అమెరికా రిపబ్లికు నాయకుని విశదీకరణ

ఇండియాపట్ల ఒక నిష్కృష్ట విధానాన్ని బ్రిటిషువారు వెంటనే ప్రకటించాలి

వాషింగ్టన్, సెప్టెంబరు 16: "ప్రస్తుతం బర్మాలోనూ, ఇండియాలోనూ, యావత్తు పసిఫికు యుద్ధరంగంలోను సర్వే సర్వత్ర వ్యాపించియున్న వేలకువేల అమెరికను సైనికుల ప్రాణాలన్నీ ఇప్పుడు ఇండియాపట్ల బ్రిటిషువారు ఒక నిష్కృష్ట విధానాన్ని అవలంబించి తదనుగుణంగా సమయం మించిపోకుండా వెంటనే ఒక ప్రకటన చేయడం పైన గట్టిగా ఆధారపడివున్నాయి" అటూ రిపబ్లికను ప్రతినిధియైన కౌల్విన్. డి జాన్సనుగారు కచ్చితంగా చెప్పివేశారు.

సెనేటుసభలోని కొంతమంది సభ్యులు ఒకానొక సమావేశంలో భారతీయ గ్రంథకర్తా, భారతీయ ఉపన్యాసకుడూ అయిన చమన్లాలుగారి ప్రసంగంవిన్న తదుపరి ఈ ప్రకటన వెలువడింది. భారతదేశానికి ముందు ముందు స్వరాజ్యపదవాం తప్పక చేస్తామని బ్రిటిషువారి నోటివెంట ఒక్క వాగ్దానం వెలువడితే చాలు-మరుక్షణంలో దాదాపు 30 లక్షల భారతీయ సైన్యం యుద్ధరంగంలోకి దూకి మిత్రమండలితో చేతులు కలిపి శత్రునిర్యాతనకు నడుము కట్టి తీరుతుందని చమన్లాలుగారు తమ ప్రసంగంలో విస్పష్టం చేశారు.

ఉపన్యాసానంతరం యునైటెడ్ ప్రెస్సు విలేఖరితో మాట్లాడేసందర్భంలో చమన్లాలుగారిట న్నారు: "జపాను సామ్రాజ్య తత్వాన్ని ఇండియా నిష్కర్షగా ప్రతిఘటిస్తుంది. జపాను సామ్రాజ్య తత్వాన్ని భారతీయులందరూ ద్వేషిస్తున్నారు. కాగా, వారు మిత్రమండలితో హృదయపూర్వకంగా సహకరిస్తారు."

జాన్సనుగారిట్లన్నారు: "ఇది చాలా ముఖ్యాతిముఖ్యమైనది. క్విబెక్కులో మన నాయకులు గట్టిగా చర్చించి తీరవలసిన ప్రధానవిషయం ఇది. బ్రిటిషువారు ఇండియాపట్ల తమకుగల పద్ధతిని గురించి ఒక విస్పష్ట ప్రకటన చేసేవరకూ భారతీయ ప్రజలు అమెరికను సైనికులకు క్రియాసహాయం ఖండితంగా చేయనేచేయరని నేను గట్టిగా విశ్వసిస్తున్నాను. భారతదేశం యొక్కా, భారతీయ ప్రజలయొక్క సహకారం మిత్రమండలికి చాలా అత్యవసరమైయున్నది. ఆ సహకారం లేనిదే వారికి బొత్తిగా జరగదు. భారతీయ నాయకులు బ్రిటిషు చెరసాలలలో మగ్గుతూవున్నంతవరకూ అది వారికి లభించడమనేది సద్ధకల్ల"

జర్మనీలోని భారతీయ ఖైదీలు

లండను, సెప్టెంబరు 15: జర్మనీ గనుకతలవనితంపుగా ఒక వేళ కూలిపోతే ప్రస్తుతం జర్మనీలో యుద్ధఖైదీలుగా వుంటున్న భారతీయుల భవిష్యత్తును గురించిన పథకాలు ఇప్పటికప్పుడే ప్రభుత్వం వారు సూచ్నా, ఇండియా కార్యాలయంవారున్ను సిద్ధం చేసిపెట్టుకొని కూర్చున్నారని నమ్మకంగా తెలుస్తున్నది.

ఆపథకాల వివరాలు మట్టుకు ప్రజానీకానికింకా వెల్లడిచేయబడలేదు. కాని, సదరు ఖైదీలను ఇండియాకు తిరిగి పంపడమూ, అక్కడ వారికి తగిన ఉద్యోగాలు కల్పించిపెట్టడమూ, తత్సంబంధ గ్రంథులయిన వారికి యథోచిత సౌకర్యాలు సమకూర్చిపెట్టడమూ, పసిఫికు యుద్ధాంతవరకూ వారి వారి సైకికదళాలకు వారి వారిని పంపడమూ మొదలైన విషయాలు ఆ పథకాల్లో ప్రధానస్థాన మాక్రమిస్తున్నవని చూచాయగా తెలుస్తున్నది. జర్మనీ కూలిపడగానే పాక్షిక సైనికరణ మనేది మాత్రం జరగదని రూఢిగా తెలిసింది.

రష్యాయుద్ధం

(1-వ పేజి తరువాయి)

సోవియట్లు ఆ పట్టణం తూర్పుగాగల ఎమానదిని దాటి జర్మన్ రక్షణలను భేదించారు. ద్వినా ఉత్తరప్రాంతమును చేరుకోవాలని సోవియట్ల ఉద్దేశ్యం. ట్రాన్సిల్వేనియాలో సోవియట్లు రుమేనియనులు అదనపు బలాల సహాయం పొంది ఉత్తర ప్రాంతాన దాడులు మొదలుపెట్టారు టుర్డా వైరుతిని బలమైన సోవియటుదళాలు హంగరీ రక్షణశ్రేణిని భేదించుకొనిగెను. కార్పేతియనుల వద్ద సాన్ నదీ తీరాన జర్మన్ శ్రేణిని శత్రువీనులు చొచ్చుకొని రాగలిగెను.

బల్గేరియా సేనలతో పోరాటం

స్పేయూ బల్గేరియా సరిహద్దులో నిన్నటి రోజున జర్మన్ సేనలకు బల్గేరియన్ సేనలకు ప్రథమ సంఘర్షణ జరిగెను. లాట్వియా ఎస్తోనియాలలో భీకరపోరాటం సాగుచున్నది. (రాయిటరు)

దీనికి బాధ్యులెవరు?

బెంగాలులో ఆహార సరకులు మురిగిపోవుట

కలకత్తా, సెప్టెంబరు 16: బెంగాలుప్రభుత్వపు సప్లయి డిపార్టుమెంటువారికి చేరిన ఖుల్నా కైత్వేకొనని గిడ్డంగిలో కొన్ని వందల బస్తాబియ్యం దాదాపు 1½ లక్షమణుపల పిండి, నూకలు మురిగిపోయి యున్నవనియు, ఆ ప్రదేశమునుండి వెలువడు దుర్గంధం భరింపరానిదిగ నున్నదనియు వార్తలు వచ్చినవి.

ఈ పిండి ఆహారంక్రింద ఉపయోగించుటకు వీలులేకున్నను గంజిపెట్టుట కుపయోగి పడవచ్చుననియు, కర్షకులు కొనవచ్చునని యు ప్రభుత్వవారు వర్తకులకు సంస్థలకు కుర్కీలర్లు పంపిట్లు తెలియుచున్నది.

15 దినముల క్రితం కూడ ఈ విధంగ మురిగిపోయిన ఆహారధాన్యపు బస్తాలు 200 మోటారు లారీలలో తీసికొనిపోబడి నగరంవెలుపల పారవేయబడెను.

రాష్ట్రంలో తీవ్రమగు కొరతం వ్యాపించియున్న ఈ కాలంలో ఇంతింత ఆహారసరకులు వృద్ధమైపోవుట తుమిపరాని విషయమనియు, ఈ సరకులను సద్వినియోగ మొనర్చియుండిన ఆకలిచే మరణించుచున్న వేలకొలది ప్రజలు జీవించియుండెదరని ప్రభుత్వవర్గము తీవ్రంగ ఖండిస్తు వంగరాష్ట్ర హిందు మహాసభవారి యాజమాన్యమున జరిగిన బహిరంగసభలో ఒక తీర్మానం గావింపబడెను. దేవతలను శాంతిపజేయుటకై సహోదరులు సలుపుటకు దాన్యాదులు నుపయోగింపకూడదని ఉత్తరువులిచ్చిన ప్రభుత్వంవారు ఇంతసరకు మురిగిపోయి నరుపయోగమగుట నెట్లు సహించిరో తెలియకున్నదని ఈసభలో పలువురుపన్యసించిరి.

నిర్మాణశాఖ సభ్యుని పర్యటనము

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16: భవిష్యత్ పురర్నిర్మాణమును గూర్చి రాష్ట్రముల అభిప్రాయమును కనుగొనుటకుగాను ఇండియా ప్రభుత్వ నిర్మాణశాఖ సభ్యుడగు సర్ ఆర్దెషీర్ దళాల్‌గారు అక్టోబరు మూడవవారము నుండి పర్యటనము ప్రారంభింతురని వారు తెలియుచున్నది మొదట వారు పంజాబులో పర్యటించెదరు. తరువాత సం॥ రాష్ట్రములలో పర్యటన సల్పెదరు.

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 19:

వేరుసెనగ: (531 పౌ॥ దా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం పెషిడ్‌పప్పు డిటో ఆలీసువెల 66-4-0. 66-14-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంటి) 1 కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సుతో సహా 148-0-0 150-0-0 ఇంకాయనూనె 38 పౌను గల డబ్బా 1 కి 18-8-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0. 105-0-0: అమందము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లర్ వర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 11 వరకం 190-0-0

చక్కెర: కాన్పూరు 47-5-6. 47-6-9: బంగారు, వెండి: నవరసు 1 కి (చిల్లరధర) 43-0-0 పెద్దాలంగాను తులం 67-0-0: సీమవెండి తులము 100 కి (రెడి) 126-0-0 తులం వెండి 1 కి 1-5-0.

సేల్స్‌టాక్సు, ప్రత్యేకం

లోహపు మార్కెటు: ఇనుము కమ్మనీలలు 1" రు. 0-6 6 టు 0-7-0 2" నుండి 3" పౌను 1 కి 0-6-6 టు 0-7-0 3" నుండి 6" పౌను 0-6-6 టు 0-7-0 ఇనుము కొయ్యమర చీలలు షిలింగు 1 కి 1-0-0 టు 1-4-0 చేతిపంపులు నెం. 2 స్టాకులేదు ఇంగ్లీషుచేతిపంపులు ఇండియను రకము 20-0-0: గొట్టపుతూలు పంపులు 1¼" 1½" 8 నుండి 12-0-0 కుళాయిలు ఇత్తడి మూతలు ¾" 2-0-0 కుళాయిలు ఇత్తడిమూతలు ¾" 2 8-0 యం. యస్. ఉక్కు చదరపు పట్టెలు 16-12-0 17-0-0 ఎం. ఎస్. రౌండు రేకులు రు. ¼" 22-8-0 ¾" నుండి 20-0-0 ¾" రు. 17-8-0 గాల్వనైజ్డ్ షీట్లు 26 బి. డబ్ల్యు. జి. 24-8-0 24 బి. డబ్ల్యు. జి. 23-8-0 22 బి. డబ్ల్యు. జి. 23-8-0 మలాము తీగెలు 16 నుండి 20 వరకు బి. డబ్ల్యు. జి. 150-0-0 200-0-0 1 పౌను. యం. యస్. అడ్డ గడియములు మరలు 1 పౌ కి, 1-0-0. 1-8-0 ½" పైగ 0-8-0 0-12-0: ఇత్తడి. గుండ్రనివి కడ్డీలు ¾" నుండి ¼" 2-8-0 యల్. బి. ¾" పైగా 2-8-0.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, సెప్టెంబరు 18:

న్యూయార్కు ప్రత్తి: అక్టోబరు	21-44/	21 45
డిసెంబరు	21.39 /	21.40
జనవరి	21.34 /	21.34
మార్చి	21.25 /	21.25
మే	21.06 /	21.07
జూలై	20.69 /	20.69
మిడ్లింగ్ హోజరు		21.92
అక్టోబరు (గరిష్టధర)		21.52
(కనిష్టధర)		21.42

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	21.45
నేటి ముగింపు వెల	21.44

సెప్టెంబరు 19: బొంబాయిధరలు:

జరిగిన ప్రత్తి నిన్నసాయంత్రం నేటిఉదయమ్నం		
సెప్టెంబరు	400-0	434-8 439 8
వెండి హోజరు	124-10	124 12
.. సెప్టెంబరు అమ్మకాలు	122-10	121-8
బంగారు హోజరు	65-4	65-14 0
.. సెప్టెంబరు అమ్మకాలు	65-2	65-4-0
నవరసు	45-4	42-8-0

మదరాసు రేడియో

సెప్టెంబరు 20 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30: సా॥ 5-30 జి. త్యాగరాజన్ (నాగస్వరం) మ॥ 1-0 వి. వి. కామేశ్వరశర్మ. 1-40; 2-30 రికార్డులు. 2-10 ఆర్. యం. సుందరం 3-0 యస్. బాలచందర్ (సితార్) సా॥ 7-0; రా॥ 8-0 పి. జే. గోవిందన్. 8-30 రికార్డులు రా॥ 10-0 కే. యస్. రామనారాయణయ్యరు.

మదరాసు 2. (60.98 మీటర్లు) ఉ॥7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-40 రంతిదేవుని చరిత్రం తెలుగులో పురాణకాలక్షేపం. 7-0 నేటి విశేషము. 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. రా॥ 9-30 కే. యస్. రామనారాయణ అయ్యరు.

సెప్టెంబరు 21 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-0 వాద్యసంగీతం. 8-30 యస్. రాజలక్ష్మి (ఫిడేలు) మ॥ 1-0; సా॥ 5-30 యస్. అల్. వెంకటేశన్. మ॥ 1-40; 2-30 రికార్డులు. 2-10 పి. యస్. రంగనాయకి (ఫిడేలు) మ॥ 3-0; సా॥ 4-30 కే. వి. లక్ష్మి, సా॥ 6-40 జంత్రసమ్మేళనం. 7-0 పి. బాలకృష్ణన్ 7-45; 8-30 టి. జ్ఞానాంబాళ్. రా॥ 10-0 యస్. నారాయణస్వామిపిళ్లై (నాగస్వరం)

మదరాసు 2. (60.98 మీటర్లు.) ఉ॥ 7-40 మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7-0 యుద్ధవార్తల విమర్శ (తెలుగు) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. రా॥ 9-30 యస్. నారాయణస్వామిపిళ్లై. (నాగస్వరం)

హోమోపతి పరీక్షలు

మా కాలేజీలో మనుష్య జంతువైద్యములు, నేర్పబడును. పైత్రేటుగా చదివి పరీక్షకు కట్టవచ్చును. పూర్తి వివరములకు 4 అణాలు తపాలుచీటి పంపుడు.

హోమోపతి మెడికల్ కాలేజి,
కింతాడకోటపాడు పోస్టు,
చోడవరం S. O. విశాఖపట్నం జిల్లా.

ఆయుర్వేద ఔషధములు

శాస్త్రోక్త గుణవంతములైన సమస్త ఆయుర్వేదఔషధములు దొరుకునంస్థ.

చరకాశ్రమము

92, పట్నంబజారు : : గుంటూరు.
మంచి కమీషనువద్దతులు గలవు.
* అన్నిచోట్ల ఏజంట్లు కావలయును *
స్టాకిస్టు: పార్వతీపురం (వి. జిల్లా.)
డా॥ వి.వి. చయనులుగారు

WELDING - - - - ELECTRODES

for Best Steel, Mild Steel, Cast Iron and Gas Welding.
BRUSHWARE:
Industrial & Commercial Purposes in 300 varieties.
ENAMELWARE:
Holloware, Hospital Requisites, Electric shades and sign boards.
GLASSWARE:
Chimneys, Tumblers and Globes of all types.
Genuine trade enquiries are cordially invited.
For particulars please apply to Selling Agents:
LIBRA AGENCIES,
Manufacturers' Agents,
2, Bunder Street,
Post Box No. 1203.
MADRAS.
Grams "MYSILK".

ఇండియన్ బ్యాంక్ లి॥

హెడ్డాఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
నార్తుటీచిరోడ్, మదరాసు,

లోకల్ ఆఫీసులు:
యెస్ప్లనేడ్, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగర్, మౌంటురోడ్డు, వరకువాకం.

బొంబాయిలోను, మద్రాసుప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు సబ్‌ఆఫీసులు కలవు.

జారీచేసి, చందా వేయబడిన

మూలధనము	రు.	60,00,000
30-6-44 తేదీకి చెల్లించిన మూలధనము	..	33,32,951
రిజర్వుఫండు	..	32,00,000
30-6-44 తేదీకి డిపాజిట్లు	..	9,48,49,465

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును. వివరములకు బ్యాంకు యే ఆఫీసుకైన వ్రాసి తెలిసికొనవచ్చును.

ఎన్. గోపాల అయ్యర్,
కార్యదర్శి.

హెచ్చరిక

గుంటూరుతాలూకా కొరిటిపాడు గ్రామకాపురస్తుడు కొరసాని బాలిరెడ్డి కుమార్తె చిన్నకోటిరెడ్డికి కడుపులో వ్యాధివలన ఆపరేషన్ చేయబడి మరణించిపోయి పిచ్చిస్థితిలోనికి మారినందున అతని మోసపుచ్చి యెవరైన యెట్టివస్తువేలుపరైనా లాయించుకున్నను నెల్లచేరవని యింకు మూలముగా ప్రచురణ చేయబడినది.

కొండారెడ్డి చంద్రారెడ్డినిశాని.

WANTED

WANTED IMMEDIATELY Special Agents on decent terms in the following centres of the Districts named hereunder:

Vizag Dist.: Vizagapatam, Palkonda, Chicacole, Bobbili, Anakapalle & Jeypore.
Anantapur Dist.: Tadpatri, Guntakal and Dharmavaram.
Cuddapah Dist.: Rajampet, Yerlagunta.
Kurnool Dt.: Dhone, Nandikotkoor, Cumbum.
Nellore Dt.: Kanigiri, Gudur, Kavali.
Chittoor Dt.: Madanapalle, Pakala, Chittoor, Kuppam.

Previous experience and Guarantee essential.

Apply to:—
New India Assurance Co., Ltd.,
Nos. 4/5, First Line Beach,
Madras.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి పేర్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీపేర్ల కవరుసహా పంపుటకు రు1/12/- నవగ్రహ పరికరణయంత్రము రు. 3-8-0 లు.
పండిత సేమాని సోమేశం శర్మ, కాకినాడ.

బహిష్టుక్రమము

రెగ్యులేటర్ (గవర్నమెంటు రిజిస్టరు) ఎంతకాలము నిలిచిపోయిన బహిష్టునైనను పునరుద్భవింపజేసి 2-3 గంటలలో దానికి సంబంధించిన అజ్ఞుల నన్నిటిని పోగొట్టును. 100/- వర్రెంటు గుణమిచ్చును. అన్ని పాడుపైనకి. ఒకీడు రు. 10-9-0. ఆంగ్లములో వ్రాయవలెను.

GANGA PRASAD LABORATORY,
(Estd. 1872,) DACCA (Bengal)

కావలెను

అనంతపూరు, బల్లారి, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలలో ధారాళమైన యేజన్సీ కమీషన్ పద్ధతిపైన, ఏజంట్లు లేక స్పెషల్ యేజంట్లుగా

సౌత్ ఇండియా కో-ఆపరేటివు యిన్సూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(హెడ్డాఫీసు - మద్రాసు)

తరఫున పనిచేయుటకు పలుకుబడి సమర్థత గలవారు కావలెను. మిగతా వివరములకు మద్రాసు పో. బా. నెం.182కు వ్రాసికొనవచ్చును.



Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.